జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



కృష్ణ | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :245 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ

మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం

వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి**

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసి--వాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్?ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్?లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్?నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?తో కలిసి సీఎం - మిగతా3లో

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




# పేదలకు వైద్య భరోసా

- ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్
- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వాసుపత్రి ఆరోగ్య భరోసా
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఈ క్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు



**అమరావతి**

ప్రాణం మీదికి వచ్చినప్పుడు ప్రాణం నిలబెట్టే వైద్యం అందితే అదే అసలైన వైద్య భరోసా. ఇదే లక్ష్యంతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ వైద్య సిబ్బందితో పేదల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. క్రిటికల్ కేర్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు యత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో విశాల వాతావరణంలో అధునాతన సాంకేతిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వాసుపత్రిపై కథనం. విశాలమైన హాల్, - మిగతా3లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి
- పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం
- పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం
- నాడు వైసీపీ నేతలు ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో - మిగతా3లో

## గణేశ్ నిమజ్జనాలు.. డీజే వాహనాలను అడ్డుకోవద్దు

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి
- నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



# ఎర్రమట్టి లారీలతో రోడ్లు ధ్వంసం, కాలుష్యంతో ఇబ్బందులు

## శంఖవరంలో ఈ నెల 25 నుంచి నిరాహార దీక్షలు

**శంఖవరం: సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలో అధిక బరువుతో కూడిన లారీల ద్వారా ప్రాసెస్ చేసిన ఎర్రమట్టి, నల్లరాయి రవాణా జరుగుతుండటంతో సుమారు 14 గ్రామాల ప్రజలు ప్రత్యక్షంగా, మరో 50 గ్రామాల ప్రజలు పరోక్షంగా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు,అధిక బరువుతో లారీల రాకపోకల కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో పాటు, దుమ్ము, శబ్ద కాలుష్యం, ప్రమాదాల భయం వంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు, ఈ సమస్యలను గ్రామస్థాయిలోని వివిధ శాఖల అధికారులు గమనిస్తున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు, ఈ నేపథ్యంలో 2026 జూన్ 19న నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు పేర్కొన్నారు,దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 25 నుంచి 29వ తేదీ వరకు శంఖవరం గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని



నిర్ణయించినట్లు తెలిపారు, శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు,రిలే నిరాహార దీక్షలకు అనుమతి మంజూరు చేయడంతో పాటు, అధిక బరువుతో లారీల రవాణాను నియంత్రించి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సంబంధిత అధికారులకు సంఘ సభ్యులు వినతిపత్రాలు సమర్పించారు,ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు గునపర్తి అపురూప్, కార్యదర్శి పర్వత రామకృష్ణ, సహాయ కార్యదర్శి పగడాల మోహన్ సన్యాసరావు, కోశాధికారి గుద్దాటి నాగేశ్వరరావు, బుర్ర సత్తిబాబు, రేలంగి వెంకటసత్యనా





రాయణ, రేలంగి వెంకన్న, బొమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

# ఉన్నతీకరణ పాఠశాలల ఉత్తర్వులు జారీ చేయాలి

**-డిఈఓ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి**

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించబడిన పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ నుండి ఉన్నతీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం కడప లోని జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో



డిఈఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 తేది 13-05- 2025 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 779 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా విద్యాశాఖ ఉన్నతీకరించడం జరిగిందని, అందులో భాగంగానే కడప జిల్లాలో కూడా 45 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించారని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది తొమ్మిదవ తరగతిని ప్రారంభించారని, ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థులు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇలా ఉన్నతీకరించబడిన పాఠశాలలకు డిఇఓ మరియు పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేయవలసి ఉందని, వారి ఉత్తర్వుల మేరకు పదవ తరగతి నామినల్ రోల్స్, ఎన్ఎంఎంఎస్ రిజిస్ట్రేషన్ కొరకు మరియు విద్యార్థులకు టీసీలు ఇచ్చే సందర్భంలో గుర్తింపు సంఖ్య పొందుపరచడానికి ఉత్తర్వులు అవసరమవుతాయని ఆయన తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్పు చెందినట్లుగా ఉత్తర్వులు లేకపోతే భవిష్యత్తులో విద్యా సంబంధిత విషయాలకు ఇబ్బందికరంగా ఉంటుందని, పదవ తరగతి విద్యార్థుల శ్రేయస్సును, ఉన్నతీకరించబడిన ఉన్నత పాఠశాలల పరిపాలనా సౌలభ్యమును దృష్టిలో ఉంచుకొని వెంటనే ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా డీఈఓ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డీఈఓ శంషుద్దీన్ స్పందిస్తూ జిల్లాలోని అప్గ్రేడ్ అయిన 45 పాఠశాలల వివరాలను సేకరించి ఆర్జేడి గారికి వెంటనే ప్రతిపాదన పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి పెండ్లిమర్రి మండల అధ్యక్షులు పి.శేషగిరిరావు, సిద్దవటం మండల అధ్యక్షులు వై.రామకేశవ, ఒంటిమిట్ట మండల సహాధ్యక్షులు టి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ.





**ఆలమూరు సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**ప్రధానమంత్రి నరేంద్ర దామోదర దాస్ మోదీ వారి జన్మదిన వేడుకల సందర్భంగా ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బిజెపి నాయకుల పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల బిజెపి అధ్యక్షులు సుంకర శ్రీరాములు ఆధ్వర్యంలో నియోజకవర్గ బిజెపి నాయకులు, ఆలమూరు మండల నాయకులు పాల్గొని ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణి జేశారు.

ఈ సందర్భంగా సుంకర శ్రీరాములు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని సేవా దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో ఓబిసి మోక్ష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, కొవ్వూరి సీతారామరెడ్డి, కే భాస్కర్ వెంకటనారాయణమూర్తి,కే నాగరాజు,సిహెచ్ సత్యనారాయణ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయమైన చర్య

### జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ డిమాండ్

**హోళగుంద, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి న్యూస్ –** పత్తికొండ మండలంలో వార్త సేకరణకు చేపడుతున్న విశాలాంధ్ర పత్రిక రిపోర్టర్ నాగరాజుపై అక్కడున్న సి ఐ దుర్భాషలాడుతూ నెట్టడం అమానుషం అని ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ సభ్యులు అన్నారు. ప్రజా సమక్షంలో రిపోర్టర్ నాగరాజును మెడ పట్టి గెంటిన సి ఐ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం హోళగుంద తాసిల్దార్ లక్ష్మీరాజు కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు నిస్వార్థంగా ఎప్పటికప్పుడు సమాచారాలను అందిస్తున్న పత్రిక విలేకరులపై ఇలాంటి దాడులు జరగడం,అక్రమ కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇటీవల నంద్యాలలో ఐ న్యూస్ రిపోర్టర్లపై కూడా అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులకు జరగకుండా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే మండల అధ్యక్షుడు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు అమీర్ సాబ్, సభ్యులు విరుపాక్షి, నాగరాజు, రవికాంత్,సంజయ్ కృష్ణ,మహేష్ గౌడ్,ముదస్సర్,తాహెర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన సందర్భంగా ప్యాపిలి పాఠశాలలో వైద్య శిబిరం

**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 17** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవం సందర్భంగా జెడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్, పీపుల్లి పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కడప రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. శ్రీ నాగముని నాయక్ గారి ఆదేశాల మేరకు, హోమియో వైద్యాధికారి డా. శ్రీ కె. రాజారావు గారు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ “ఆరోగ్యమే మహాభాగ్యం, విద్యార్థి దశ నుండే ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది” అని తెలిపారు. “ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల జలుబు, జ్వరం, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రతిరోజూ గోరువెచ్చని నీరు తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం” అని సూచించారు. “చర్మ సంబంధిత వ్యాధులు దురద, గజ్జి, ఫంగల్ ఇన్ఫెక్షన్లు రాకుండా రోజూ స్నానం చేయాలి, చెమటతో ఉన్న బట్టలు వెంటనే మార్చుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. హోమియో వైద్యం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులు శాశ్వతంగా నయమవుతాయి, ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు ఉచితంగా లభిస్తాయి” అని తెలిపారు. అనంతరం చర్మ సంబంధిత వ్యాధులు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు, మిగిలిన అవసరమైన మందులను ఫిజికల్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ









విద్యార్థులకు విలువైన సూచనలు ఇచ్చినందుకు డాక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. హెచ్.ఎం పద్మాబాయి గారు తరచూ తమ పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థులకు విలువైన సూచనలు ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బయాలజీ ఉపాధ్యాయులు శేఖర్ గారు, పి.డి జనార్దన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సువర్ణ టీచర్, గంగాధర్, సుదర్శన్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యాచరణ మరియు ఐడి కార్డుల పంపిణీ

**సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఈనెల 20వ తేదీ అనగా ఆదివారం నాడు ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల భవిష్యత్ కార్యాచరణ మరియు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ పార్టీ ఇన్చార్జ్ నరేష్ రెడ్డి గారు జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి గారు ఉరవకొండ నియోజకవర్గం పరిశీలకులు గోవర్ధన్ రెడ్డి గారు హాజరవుతున్నారు ఈ సమావేశం ఉదయం 9:30 గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది సమావేశంలో అజెండాగా పార్టీ ఐడెంటిటీ కార్డుల పంపిణీ స్థానిక సంస్థల ఎన్నికలు నియోజకవర్గంలో నెలకొన్న కరువు పరిస్థితిలో పంటల పరిస్థితిపై చర్చించడం జరుగుతుంది. కావున ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# ఘనంగా పెదపళ్ల శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ఆలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలు.



**ఆలమూరు సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**ఓం విశ్వకర్మ పరబ్రహ్మణే నమఃవిశ్వకర్మ జయంతి హిందూ సంప్రదాయంలో దేవశిల్పి, వాస్తుశిల్పి అయిన విశ్వకర్మ దేవుడిని ఆరాధించే పర్వదినం. విశ్వకర్మ దేవతల కోసం నగరాలు,ఆయుధాలు, భవనాలు మరియు ఇతర అద్భుత నిర్మాణాలను రూపొందించిన దైవ శిల్పిగా పురాణాల్లో వర్ణించబడ్డారు. శిల్పులు, కార్మికులు, ఇంజినీర్లు, మెకానిక్‌లు, పరిశ్రమలు, కర్మాగారాలు మరియు యంత్రాలతో పనిచేసేవారు ప్రత్యేకంగా విశ్వకర్మ పూజలు నిర్వహిస్తారు. పనిముట్లు, యంత్రాలు, వాహనాలు మరియు పని ప్రదేశాలను శుభ్రపరిచి విశ్వకర్మ పూజ చేస్తారు. పనిముట్లను పూజించడం ఈ రోజున ముఖ్యమైన సంప్రదాయం. విశ్వకర్మ జయంతిని సాధారణంగా కన్యా సంక్రాంతి సందర్భంగా, సూర్యుడు కన్యా రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకుంటారు. మనకు వృత్తి, నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకత మరియు నిర్మాణ రంగాల ప్రాముఖ్యతను గుర్తుచేసే పర్వదినంగా విశ్వకర్మ జయంతిని భావిస్తారని ఆలమూరు మండల బిజెపి నాయకులు అన్నారు. విశ్వకర్మ జయంతిని ఆలమూరు మండలం పెదపళ్ల శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ఆలయం వద్ద గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుంకర శ్రీరాములు,అయినవిల్లి సత్తిబాబు గౌడ్,కే సుభాష్,కొవ్వూరి సీతారాం రెడ్డి, ఆంజనేయులు,కే నాగరాజు,సిద్దిరెడ్డి శ్రీనివాస్,పర్వతాల వెంకటనారాయణమూర్తి, విశ్వకర్మ కులవృత్తుల కార్మికులు పాల్గొన్నారు.

# హొళగుంద జన ఔషధి కేంద్రంలో స్వచ్ఛత పక్వాడ

**పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కల పెంపకం..**

**ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణంపై అవగాహన**



హొళగుంద, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ – ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజనలో భాగంగా, ఏపీ అధికారి శ్రీ అల్లూ హరికృష్ణ ఆదేశాల మేరకు హొళగుందలోని జన ఔషధి కేంద్రం వద్ద స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం పరిసరాలను శుభ్రపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జన ఔషధి కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన వాతావరణం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన ఔషధి ఫార్మాసిస్ట్ మిస్బా,ల్యాబ్ టెక్నీషియన్ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దహ్యాట బీసీ కాలనీ రహదారికి మహర్దశ

**వైకుంఠం జ్యోతి ఆదేశాలతో గ్రావెల్ ఏర్పాటు..**

**హోళగుంద,సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు పెద్దహ్యాట గ్రామంలోని బీసీ కాలనీ ప్రధాన రహదారిపై గ్రావెల్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించారు. పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, టీడీపీ యువ నాయకులు బి.జి. హల్లి వీరేంద్ర, పెద్దహ్యాట బీకే వీరేష్ ఆధ్వర్యంలో రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు మాట్లాడుతూ.. పెద్దహ్యాట గ్రామంలోని బీసీ కాలనీ ప్రధాన రహదారిపై వర్షం కురిసిన ప్రతిసారీ మోకాళ్ల లోతు నీరు నిలిచిపోయేదని తెలిపారు. దీంతో కాలనీ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. అందులో భాగంగా రహదారిపై గ్రావెల్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.





# ఎండిపోతున్న పంటలు.. పట్టించుకోని ప్రభుత్వం

**రైతుల కష్టాలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి డిమాండ్**





**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎండిపోతున్న పంట పొలాలను వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి గురువారం పరిశీలించారు. వైఎస్సార్‌సీ పీ గుంతకల్లు నియోజకవ ర్గం మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ వై. వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు యాదవ్ ఆధ్వర్యంలో ఈ పంటల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి స్వయంగా రైతుల పొలాల్లో కి వెళ్లి పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సాగు పరిస్థితులు, వర్షాభావంతో ఎదురవుతు న్న ఇబ్బందులు, పంటల నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంత రం ఆమె మాట్లాడుతూ గుంతకల్లు మండలం వ్యాప్తంగా సరైన సమయం లో వర్షాలు కురవకపోవడం తో అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నా యి. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేసినప్పటికీ ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతుల పొలాల్లో పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే పాలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థి తులను తెలుసుకోవాలి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలి" అని ఆమె డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు నైరుతి రెడ్డి పేర్కొన్నారు. "రైతు సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసింది. ప్రస్తుతం పంట నష్టాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కేవలం ప్రకటనలకే పరిమి తం కాకుండా కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్య లను పరిష్కరించాలి. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి పారదర్శకంగా నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలి" అని ఆమె డిమాండ్ చేశారు. రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని, పంట నష్టాలపై సంబంధిత అధికా రుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని నైరుతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాము, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయకులు, పంచాయ తీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు కసాపురం తిక్కస్వామి, రైతు విభాగం పట్టణ అధ్యక్షులు జగదీష్, ప్రచార విభాగం మండల అధ్యక్షులు వెంకటేష్, నాయకులు రమేష్, రాంజీనేయాలు, పెన్నాయా, మల్లికార్జున గ్రామ రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వ భరోసా

**124 మందికి 286 ఉపకరణాల పంపిణీ రూ.25.95 లక్షల విలువైన పరికరాలు అందజేత**



**బాపట్ల సెప్టెంబరు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దివ్యాంగులు, వృద్ధులు ఇతరులపై ఆధారపడకుండా రోజువారీ జీవితాన్ని సాగించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ స్వావలంబన సాధించాలని ఆయన కోరారు. గురువారం బాపట్ల కలెక్టరేట్‌లో అలింకో ఆధ్వర్యంలో నిర్వహించిన సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ఉపకరణాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏడీఐపీ, రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకాల ద్వారా అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు వారి అవసరాలకు అనుగుణంగా సహాయ పరికరాలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీల్‌చైర్లు, బ్యాటరీతో నడిచే సైకిళ్లు, ట్రైసైకిళ్లు, వాకర్స్, క్రచెస్, వాకింగ్ స్టిక్స్, వినికిడి పరికరాలు తదితర ఉపకరణాలు వారి కదలికలకు, రోజువారీ పనులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.బాపట్ల నియోజకవర్గంలో నిర్వహించిన శిబిరాల ద్వారా లబ్ధిదారులను గుర్తించి ప్రస్తుతం పరికరాలు అందిస్తున్నామని, రానున్న రోజుల్లో జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ అర్హులకు ఉపకరణాలు అందిస్తామని కలెక్టర్ వెల్లడించారు. తాజా కార్యక్రమంలో 124 మంది లబ్ధిదారులకు 286 సహాయ పరికరాలు పంపిణీ చేస్తున్నామని, వీటి విలువ సుమారు రూ.25.95 లక్షలు అని తెలిపారు.ప్రతి దివ్యాంగుడి వివరాలను స్వర్ణ బాపట్ల పోర్టల్‌లో నమోదు చేసి, వారి అవసరాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అవసరాలను బట్టి అలింకో ద్వారా తగిన పరికరాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్హులైన వారు తమ వివరాలను పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ మాట్లాడు తూ, సహాయ పరికరాలు దివ్యాంగులు, వృద్ధుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచడంతో పాటు స్వతంత్రంగా జీవించేందుకు దోహదపడ తాయని తెలిపారు. జిల్లాలో 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా వయోజన, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్తమ్మ, అలింకో అధికారులు, సాంకేతిక సిబ్బంది, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. బ్యాటరీతో నడిచే సైకిళ్ల వినియోగం, నిర్వహణపై అలింకో సాంకేతిక సిబ్బంది లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

## శ్రావణమాస ఉత్సవాల విజయవంతం

**కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన పాలకమండలి సభ్యులు సుధాకర్**

**ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం**



**హోళగుంద, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో 2026 శ్రావణమాస ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యులు, ఈవో, ఏవో, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, తాగునీటి విభాగం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, ఉరుకుంద గ్రామస్తులకు ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సేవలందించిన వారిని మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యుడు సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నిర్వహించే శ్రావణమాస ఉత్సవాల మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ట్రాఫిక్, పారిశుధ్యం, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిన ఆలయ చైర్మన్ టీజీ పాండురంగ శెట్టి, ఈవో వాణి, పాలకమండలి సభ్యులను అభినందించారు.

## ఘనంగా జరిగిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, గౌతు నాగు ల ముద్దుల మనవడి బారసాల శుభకార్యం.



**ఆలమూరు సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,ప్రముఖ రియల్టర్ గౌతు సుబ్రహ్మణ్యం(నాగు) ముద్దుల మనవడు, చల్లా సుధీర్ కుమార్, ఆశ దంపతుల రెండవ కుమారుడు గౌరీష్ నాగు ధ్రువ్ బారసాల శుభకార్యం బుధవారం కాకినాడ జిల్లా కత్తిపూడిలోని అమ్మమ్మ, తాతయ్యల ఇంట్లో అత్యంత వేడుకగా జరిగినది.చిన్న బిడ్డను మొదటిసారి ఊయలలో వేసే వేడుకను సాధారణంగా "బారసాల" లేదా "ఊయల వేడుక" అని అంటారు.పసుపు, కుంకుమ, పూలతో ఊయలను అలంకరించి చినబాబు చల్లా గౌరీష్ నాగు ధ్రువ్ ను ఊయలలో వేసారు.కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఆనందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు దంపతులు, గౌతు నాగు దంపతులు, చల్లా సుధీర్ కుమార్ దంపతులు బిడ్డను ఆశీర్వాదించి దీవించారు.ఈ బారసాల కార్యక్రమంలో గౌతు బుజ్జి, యాళ్ళ రాంబాబు,దూది చిన్ని,చల్లా నానాజీ, చల్లా భూషణం,సిరిగినీడి ఆదినారాయణ,రామకుర్తి జగాలు దంపతులు పాల్గొని చిన్నారి బాబుని ఆశీర్వదించారు. ఇంకను ఈ కార్యక్రమంలో ఎలుగుబంట్ల సాయిబాబు,సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), బందు మిత్రులు పాల్గొన్నారు.

## ట్రీలీస్ స్కూల్‌ను సీజ్ చేసేంత వరకు ఆందోళన విరమించేది లేదు: ప్రజాబలం సంఘం



**సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** వినియోగదారుల హక్కులను కాలరాస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రీలీస్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ప్రజాబలం సంఘం మరియు బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు చేపట్టిన ముట్టడి కార్యక్రమం తీవ్రరూపం దాల్చింది.ప్రజాబలం సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రామప్ప నాయక్ నాయకత్వంలో సంఘం నాయకులు, తల్లిదండ్రులు డీఈఓ ఆఫీస్ ముందరే నిరసన తెలుపుతూ, అక్కడే భోజనాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడుతూ... డీఈఓ గారు నేరుగా వచ్చి బాధిత తల్లిదండ్రుల సమక్షంలో ట్రీలీస్ స్కూల్‌ను సీజ్ చేసేంతవరకు ఈ స్థలం నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి, తక్షణమే సదరు పాఠశాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాబలం సంఘం నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు, వివిధ సంఘం నాయకులు బాధితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం భరోసా!..

**ఆరోగ్యం అందరి హక్కు!..**

**పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత!..**

**ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ స్వర్ణలత!..**



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆరోగ్యం అందరి హక్కు, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత,సూచించారు. గురువారం రాజుపేట కాలనీలో ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత, మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాల స్ఫూర్తితో, భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆయుర్వేదం శరీరం, మనస్సు, ఆహారం, జీవనశైలిని సమగ్రంగా పరిగణించే వైద్య విధానమని వివరించారు. వాత,పిత్త,కఫ, సమతుల్యతతో పాటు జీర్ణక్రియ,ఆహార నియమాలు, ఆరోగ్యకరమైన జీవన శైలికి ఆయుర్వేదంలో ప్రాధాన్యత ఉందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణలో ఆయుర్వేద వైద్యం ఉపయోగకరంగా ఉంటుందని, వ్యక్తిఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహాతోచికిత్స తీసుకోవాలని సూచించారు. ఆయుర్వేదం లో అద్భుతమైన చికిత్సా విధానాలు ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ స్వర్ణలత కోరారు.ఆయుర్వేద మందులు రోగులకు పంపిణీ చేశారు. ఈ ఆయుర్వేద శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, రోగులు పాల్గొని విజయవంతం చేశారు.

# స్వచ్ఛతే సేవ – స్వచ్ఛతే బాధ్యత

**బాపట్లలో నెల రోజుల పాటు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు**

**సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు ప్రత్యేక కార్యక్రమాలు**




**బాపట్ల సెప్టెంబరు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు పరిశుభ్రమైన పట్టణం, ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంగా బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా,2026 కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు నెల రోజుల పాటు పట్టణంలో వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పారిశు ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించను న్నారు. కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పాఠ శాల విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన, యువత భాగస్వా మ్యం, ఆరోగ్య పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ, ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్)పై ప్రత్యేక కార్య క్రమాలు చేపట్టనున్నారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగా హన కల్పించనున్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏఈ చల్లా శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సీహెచ్ కరుణ తదితరులు పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి జమ్మలపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటరీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి భరోసా

**ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే**

**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వాపట్టణం 3వ వార్డులో ఇందేటి ప్రసాద్ ఇంట్లో నివాసం ఉంటున్న మెట్టా వెంకటేశర్లు,నాగలక్ష్మి దంపతుల ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయింది. విషయం తెలుసుకున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును, కుటుంబానికి కలిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనుకోని ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అండగా నిలుస్తూ వేగేశన ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధితులకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, వార్డు ప్రెసిడెంట్ యలవల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవనీయులైన మైనారిటీ కమిషనర్ గారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి అనంతపురం జిల్లాలో మైనారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిందిగా వినతి

**సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-ఆవాజ్ అనంతపురం జిల్లా కమిటీ తరఫున అనంతపురం జిల్లాలోని మైనారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మీ దృష్టికి సంక్షేమం మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ6 కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉంది.కావున క్రింది సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.



**1. విద్యా రంగం:**
మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి. మైనారిటీ విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ కేంద్రాలను మరింత విస్తరించాలి.

**2. మైనారిటీ ఫైనాన్స్ పథకాలు:**
మైనారిటీ యువత, మహిళలు మరియు చిన్న వ్యాపారులకు స్వయం ఉపాధి కోసం రుణాలు, ఆర్థిక సహాయం సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.

**3. ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి:**
మైనారిటీ యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి మరియు ఉపాధి కల్పన కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాలి.

**4. మైనారిటీ విద్యార్థుల వసతి:**
మైనారిటీ విద్యార్థులకు తగిన సంఖ్యలో హాస్టళ్లు ఏర్పాటు చేసి, ఉన్న హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరచాలి.

**5. మైనారిటీ కాలనీల అభివృద్ధి:**
మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.

**6. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ:**
జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు గురైన వక్ఫ్ ఆస్తులను గుర్తించి, వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలి.

**7. మైనారిటీ మహిళా అభివృద్ధి:**
మైనారిటీ మహిళలకు కుట్టు, హస్తకళలు, చిన్న5 పరిశ్రమలు తదితర రంగాల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

**8. ప్రభుత్వ పథకాలపై అవగాహన:**
మైనారిటీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

9. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం:10. అర్హులైన5 ముస్లింమైనార్టీలకుఇల్లు ఇల్లు స్థలాలు కేటాయించాలి.

**11. అర్హులైన ముస్లిం మైనార్టీలందరికీ పింఛన్లు ఇవ్వాలి.**

అనంతపురం జిల్లాలోని మైనారిటీ ప్రజలు, ప్రజా సంఘాలు మరియు మైనారిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.అందువల్ల పై సమస్యలన్నింటినీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, అనంతపురం జిల్లాలోని మైనారిటీ ప్రజలకు న్యాయం చేయాలని ఆవాజ్ అనంతపురం జిల్లా కమిటీ తరఫున వినమ్రంగా కోరుతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ అనంతపురం జిల్లా కమిటీ.ఆవాజ్ జిల్లా కార్యదర్శి వలి ,ఇర్ఫాన్ ,ఇస్మాయిల్, జిలాన్ , ఇర్ఫాన్, జాకీర్,అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు ‘సేవా సంకల్పం’..!

## గౌరిదేవిపేట పీహెచ్‌సీలో డా.దినకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## మురుమూరులో డా.శ్రీదేవి పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య పరీక్షలు బండారిగూడెం, అయ్యవారిపేటలో దోమతెరల పంపిణీ

**ఎటపాక, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా మండలంలోని గౌరిదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ‘సేవా సంకల్ప అభియాన్--2026’ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినకర్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, పరిసర గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, రక్తహీనత తదితర పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసి, వైద్య సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, యువతకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో పీహెచ్‌సీ పరిధిలోని మురుమూరు గ్రామంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, ఇతర రోగులకు అవసరమైన రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా విస్సాపురం పంచాయతీ పరిధిలోని బండారిగూడెం, గొమ్ము కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని అయ్యవారిపేట గ్రామాల్లో ప్రజలకు దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమకాటు నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలను కూడా





నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పీహెచ్‌సీని ఆశ్రయించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం







చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో టీడీపీలోకి 40 కుటుంబాల చేరిక

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే ఆకర్షణ

## ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానం

**ఎటపాక, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గురువారం 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ నాయకత్వంలో ఈ చేరిక కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండేటి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి వల్లభనేని చందు, మండల తెలుగు యువత నాయకుడు పాటి సంపత్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జి ఏలూరి వెంకన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పుట్టి రమేష్‌బాబు, నలజల శ్రీకాంత్, బాచినేని శ్రీకాంత్, టీడీపీ మండల నాయకులు, లక్ష్మీపురం గ్రామపంచాయతీ టీడీపీ నాయకులు గుండేటి వెంకన్న, గ్రామ కమిటీ కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, బాదావత్ స్వామి,



గూగులోతు శ్రీను, పరిశిక రాంబాబు, కొత్తపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

## -ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బన్నులు, కాయల పంపిణీ



**సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** భారతదేశ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్నిక్తీ పురస్కరించుకుని కూడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ నాయకులు సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వృద్ధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, రోగుల సహాయకులు, ఆసుపత్రిలో ఉన్న ఇతరులకు పాలు, బన్నులు, కాయలు పంపిణీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని ప్రజా సేవా దినోత్సవంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ కూడేరు మండల అధ్యక్షులు బోయ గోపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పేదలు, వృద్ధులు, రోగులకు అండగా నిలవడం ద్వారా సమాజ సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌ఇ మోర్చా కార్యవర్గ సభ్యులు మలోబులు, ఈశ్వరయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ స్వామి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కోయిల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులకు అల్పాహారం,పాలు అందజేశారు.

# రోడ్డు పనుల్లో నాణ్యతే కీలకం

**రూ15 కోట్లతో అభివృద్ధి పనులు**

**గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశం**



**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నుంచి పాండురంగాపురం వరకు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నూతన రోడ్డు అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఈ పనుల పురోగతిని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ, ఎలక్ట్రికల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి రహదారి పనుల నాణ్యత, జరుగుతున్న పనుల తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి అలసత్వానికి తావివ్వకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా రహదారి నిర్మాణం ఉండాలని సూచించారు. పనుల కారణంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తిచేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. పర్యటనలో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి డిఈ అరుణ, బాపట్ల తాసిల్దార్ సలీమా, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందే విధానం,అందుబాటులో ఉన్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రత్తిపాడు మండల ఇన్‌చార్జి గట్టిం వెంకటరమణ,కూటమి నాయకులు అలమండ చలమయ్య,కె విజయకుమార్, జి శ్రీనివాస్,ఆర్ కృష్ణారావు,ఎస్ వీరబాబు,విశ్వహిందూ పరిషత్ జిల్లా సత్సంగ కన్వీనర్ కె కిరీట్, లక్ష్మీ,జి సీతారాం,జె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని వి అర్ ఎ ల నిరసన.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 17.**తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ పోడూరు మండలం లోని వి అర్ ఎ లు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నిరసన ప్రదర్శన చేశారు. సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వి అర్ ఎ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండలం వి అర్ ఎ ల సంఘం అధ్యక్షులు బి ప్రకాశరావు ఉపాధ్యక్షులు కె సూర్యనారాయణ మండలం లోని 33 మంది వి అర్ ఎ లు పాల్గొన్నారు.

## కలచట్ల హరిజనవాడలో నీటి కష్టాలు :




**ప్రజాజ్యోతి న్యూస్- ప్యాపిలి** మండలంలోనికలచట్ల హరిజనవాడలో నీటి చుక్క దొరకక, వర్షాలురాక బోర్లు పనిచేయక గత నెల రోజులుగా హరిజనవాడ ప్రజలు తీవ్ర నీటికష్టాలతో విలవిలలాడుతున్నారు. ఊర్లో ఎక్కడ చూసినా దాహార్తి కేకలే వినిపిస్తున్నాయి. గ్రామం లో ఉన్న ఒక్క బోర్ ఉన్నప్పటికీ నీరు అర్ధగంట మాత్రమే వస్తున్నప్పటికీ, అవి ఎప్పుడు వస్తాయో తెలియని అనిశ్చితి నెలకొనడం తో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కూలి పనులు మానైనా నీటి కోసమే సమయం తాగునీటి కోసం గ్రామస్తులు తమ రోజువారీ కూలి పనులను సైతం మానుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉదయం నుంచే వాటర్ ట్యాంకులు, కుళాయిల వద్ద బిందెలతో పడిగాపులు కాస్తున్నారు. మండుటెండలో గంటల తరబడి వేచి ఉండటం వల్ల కనీసం మధ్యాహ్న భోజనం కూడా చేయలేకపో తున్నామని మహిళలు కన్నీటిపర్యంతమవు తున్నారు. తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా తాగడానికి, ఇంటి అవసరాలకు నీళ్లు లేక నానా అవస్థలు వడుతున్నాం. ఈ నీటి ఎద్దడిపై జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి కలచట్ల హరిజనవాడకి శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సరఫరాను పునరుద్ధరించా లని, తాగునీటి కష్టాల నుంచి తమను గట్టెక్కించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు విత్తన గుళికలతో పీఎండీఎస్ సాగు



**రామాపురం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకటమోహన్ రైతు నాగలక్ష్మి గారి 3.50 ఎకరాల పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అనుములు, పెసలు, అలసంద, మొక్కజొన్న, సజ్జలు తదితర పంటల విత్తనాలతో విత్తన గుళికలు తయారు చేసి పొలంలో వేశారు. విత్తన గుళికలుగా తయారు చేసి విత్తడం వల్ల విత్తనాలకు రక్షణ లభించి, ఎల్‌నినో పరిస్థితులను తట్టుకుని మొలకెత్తేందుకు సహాయపడుతుందని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న రాయితీ ద్వారా ఉలవల విత్తనాలను తీసుకుని, వాటితో పాటు అలసంద, అనుములు, మేత జొన్న వంటి పంటలను ప్రతి రైతు బీడు భూముల్లో విత్తన గుళికలు తయారు చేసి విత్తుకోవాలని ప్రకృతి వ్యవసాయ సమితి సభ్యులకు సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ సమితి సమన్వయంతో ప్రతి రైతు బీడు భూముల్లో విత్తనాలు విత్తుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.టి. మధుకర్, మార్కెటింగ్ ఎం టి, రవీంద్ర గౌడ్,ఎఫ్ఎమ్‌టి సదాశివరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మదనపల్లె మున్సిపాలిటీలో డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు ఎప్పుడు?

**హామీలతో కాలయాపన చేస్తున్న అధికారులు**

**-- పనుల భారం, జీతాల కోసం కార్మికుల ఎదురుచూపులు**

**సాంబశివఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి**



**మదనపల్లి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సి పాలిటీలో పనిచేస్తున్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికు లకు నెలల తరబడి పెం డింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మదనపల్లె పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ కీలక పాత్ర పోషిస్తున్నా రని, ఎండ, వర్షం, అనారోగ్య పరిస్థితులను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు."డైలీ వేజెస్ కార్మికుల జీతాలు చెల్లించేందుకు ముహూర్తం ఎప్పుడు కుదురుతుంది?" అని అధికారులను ప్రశ్నించారు. ప్రతిసారి జీతాలు చెల్లిస్తామని హామీలు ఇస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు.ఒకవైపు కార్మికులపై పనిభారం పెరుగుతుండగా, మరోవైపు కుటుంబాలను పోషించుకోవడానికి రావాల్సిన జీతాల కోసం వారు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జీతాలు ఆలస్యం కావడం తో కార్మికుల కుటుంబాలు ఆర్థికఇబ్బందులుఎదుర్కొంటున్నాయని తెలిపారు. మదనపల్లె మున్సిపాలిటీలో పనిచేస్తున్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాల సమస్యపై స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకుని, అధికారులతో మాట్లాడి వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సాంబశివ కోరారు.కార్మికులతో పనులు చేయించుకుని వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేయడం సరికాదని, ఇకపై జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందేలా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం



**రామాపురం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా ఈరోజు బిజెపి మండల అధ్యక్షుడు గంప సుబ్బరాయుడు గారి ఆధ్వర్యంలో రామాపురం పీహెచ్ సి సెంటర్లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు మరియు బ్రెడ్ అందజేయడం జరిగింది అలాగే శ్రీకృష్ణ దేవాలయం నందు మన మోదీ గారు ఆయురారోగ్యాలు బాగుండాలని కోరుకుంటూ అర్చన చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి జనరల్ సెక్రెటరీలు కర్ణపు సుధాకర్ రెడ్డి, చిన్న ఆంజనేయులు, కార్యదర్శి గంప చిన్న సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రామచంద్ర, దేరంగుల పిచ్చయ్య మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## స్వచ్ఛత హీ సేవా లో యువత భాగస్వామ్యం కావాలి: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు నెల రోజుల పాటు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ నెల రోజుల వ్యవధిలో పట్టణం లోని ముఖ్య ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా శుభ్రం చేయడం, స్వచ్ఛత కోసం పాఠశాలలో పరిశుభ్రత పై అవగాహన కల్పించడం, యువతను భాగస్వామ్యశీ చేయడం, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం, స్వచ్ఛత కోసం ప్రజలను భాగస్వామ్యులను చేయడం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని, అందువలన ఈ నెల రోజుల పాటు జరిగే అన్ని కార్యక్ర మాల లో పట్టణ ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని పట్టణ పరిశుభ్రతకు సహకరించా లని మున్సిపల్ కమిషనర్ కోరారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి ప్లేడ్జ్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాషా, సిఎంఎం కిరణ్ మరియు సచివాల యం సానిటరీ సిబ్బంది, మెప్మ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం



**మెలియాపుట్టి (ప్రతినిధి) పి. రవికుమార్ రెడ్డి, ప్రజాజ్యోతి: సెప్టెంబర్ 17** పాతపట్నం నియోజకవర్గం, మెలియాపుట్టి మండలం మెలియాపుట్టిలోని కమలా కళ్యాణ మండపంలో పాతపట్నం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త శ్రీమతి రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్ని స్థాయిల్లో అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. వెన్నుపోటు పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు ఛీకొడుతున్నారని, నిత్యం ప్రజలను మోసం చేస్తూ వెన్నుపోటు పొడుస్తోందని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకుని పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఐదేళ్లుగా పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గత ఐదేళ్లుగా పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్న ఒక గంజాయి కేసు ముద్దాయిని గొల్లప్రోలు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... అల్లూరి సీతారామరాజు జిల్లా, జి. మాడుగుల మండలం, పెద్దబయిలు గ్రామానికి చెందిన మర్రి గోపాలరావు అలియాస్ మోహనరావు (25) పై 2021లో ఎన్డీపీఎస్ యాక్ట్ కింద క్రైమ్ నంబర్ 28/2021 ద్వారా కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ ముద్దాయి పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు.ఈ నేపథ్యంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. రామకృష్ణ ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. నిందితుడి ఆచూకీ కోసం తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తుండగా, గురువారం పోలీసులకు ముందస్తు సమాచారం తో గొల్లప్రోలు శివారు చేబ్రోలు వైపు హైవే 'ఎ 'జంక్షన్ సమీపంలో గల నల్లం వారి లేఅవుట్ వద్ద పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి నిఘా పెట్టారు. గొల్లప్రోలు వీఆర్వోలు దొండపాటి చంటిబాబు, పెనుమల్లు సత్తిరెడ్డిల మధ్యవర్తిత్వ సమక్షంలో ముద్దాయి మర్రి గోపాలరావును విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన ముద్దాయిని రిమాండ్ నిమిత్తం పిఠాపురం జేఎఫ్సీఎం కోర్టు ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవ ను పురస్కరించుకుని 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం



**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అంబేద్కర్ నగర్, తిలక్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవ ను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు పీపీ యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ గంగాధర్ డాక్టర్ హరిత తెలిపారు.ఈ సందర్భంగా శిబిరాలకు హాజరైన ప్రజలకు మధుమేహం, అధిక రక్తపోటు తదితర అసంక్రమిత వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ గంగాధర్ డాక్టర్ హరిత మాట్లాడుతూ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, నిత్య వ్యాయామం చేయడం, పొగాకు మరియు మద్యపానానికి దూరంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు, వైద్య సిబ్బందితో ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయడం, అసంక్రమిత వ్యాధులను ముందుగానే గుర్తించి నియంత్రించడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించ డమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు భద్రత



**గుంతకల్లు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్‌లో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రసాయన శాస్త్ర విభాగం రిటైర్డ్ లెక్చరర్ కృపేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఓజోన్ పొర సూర్యుని నుంచి వచ్చే హానికరమైన అతినీలలో హిత కిరణాల నుంచి భూమిపై జీవరాశులను రక్షిస్తుందని తెలిపారు. ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, పర్యావరణంపై దాని ప్రభావాలు, ఓజోన్ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించా ల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. కార్యక్రమా న్ని రసాయన శాస్త్ర విభాగం ఇన్‌చార్జి ఎం. జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవి శంకర్ శర్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. కె. హనుమంత రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డా. జి. పవన్ కుమార్, చరిత్ర విభాగం లెక్చరర్ డా. కె. గోపి నాయక్, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా 'స్వచ్ఛ పాఠశాల - స్వచ్ఛత కోసం యువత'







**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛ పాఠశాల - స్వచ్ఛత కోసం యువత' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు, స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇందులో విద్యార్థులు చురుగ్గా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో, ఇళ్లలో చెత్తను సేకరించేందుకు వాడే 4 రకాల డస్ట్ బిన్స్ తడి, పొడి, హానికర, ఎలక్ట్రానిక్ వ్యర్థాల బుట్టలు ప్రాధాన్యతను, వాటిని ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం విద్యార్థులందరితో కలిసి 'స్వచ్ఛత' ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పొందూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిగిలిపల్లి పద్మావతి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూన రవికుమార్
- అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు
- ప్రజలజీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ అవతంగంలో నిర్వహించిన పొందూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిగిలిపల్లి పద్మావతి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ చిగిలపల్లి పద్మావతి ,ఉపాధ్యక్షురాలు కొంచాడ లక్ష్మీ తో పాటు మిగతా మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు అండగా నిలిచేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది అని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, వారి పంటలకు గిట్టుబాటు ధర లభించేలా సహకరించడం, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయడంలో మార్కెట్ కమిటీలు కీలకంగా పనిచేయాలన్నారు. రైతుల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చిగిలిపల్లి పద్మావతి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆముదాలవలస నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని కూన రవికుమార్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే దిశగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిగిలిపల్లి పద్మావతికి ఎమ్మెల్యే కూన రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి పద్మావతి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరియు మార్కెటింగ్ అధికారి బి రవికిరణ్ ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,పి. ఎ .సి.ఎస్ చైర్మెన్ వందాన మురళీ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ, ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు, మండల వ్యవసాయ శాఖ ఏ.డి శ్రీనివాస రావు తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల కూటమి నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## అన్నదాన బియ్యం వేలం వివాదం: నలుగురి అరెస్ట్, రిమాండ్




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** శ్రీకృష్ణాష్టమి అన్నదాన కార్యక్రమంలో మిగిలిపోయిన బియ్యం బస్తాల వేలం పాట వివాదంలో ఒకరిపై దాడి చేసి గాయపరిచిన నలుగురు నిందితులను గొల్లప్రోలు పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఈ నెల 7వ తేదీన శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మిగిలిన బియ్యం బస్తాలను కమిటీ సభ్యులు వేలం వేస్తుండగా, అదే గ్రామానికి చెందిన యలమంచిలి ఈశ్వరుడు అలియాస్ శివ, యలమంచిలి రాముడు, యలమంచిలి శ్రీను, యలమంచిలి గంగారావు లు కలిసి వేలం పాట జరగకుండా అడ్డుకున్నారు.ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ఇసరపు వీరబాబు (35) అనే వ్యక్తి వారిని వారించేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన సదరు నలుగురు వ్యక్తులు వీరబాబుపై ఒక్కసారిగా దాడికి దిగారు. వారిలో యలమంచిలి ఈశ్వరుడు అలియాస్ శివ అక్కడ ఉన్న కుర్చీతో వీరబాబు తలపై బలంగా కొట్టడంతో అతనికి రక్తగాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ కేసు (సి ఆర్. నీ.శీ. 144/2026, యు /ఎస్ ఈ సి . 118(1), 115(2) తీ/ష 3(5) బి ఎం ఎస్ ) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు నలుగురిని గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం పిఠాపురం జేఎఫ్సీఎం కోర్టు ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## మోదీ జన్మదిన సందర్భంగా ప్యాపిలి టీడీపీ కార్యాలయంలో వేడుకలు



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి :**టీడీపీ కార్యాలయంలో దీపాలు వెలిగించి ప్రత్యేక కార్యక్రమం

**ప్యాపిలి, సెప్టెంబర్ 17 (ప్రజ్వల ప్రజా న్యూస్ -- రిపోర్టర్ మధు మోహన్):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ రేణుకాదేవి, ఎక్స్ ఏఎంసీ చైర్మన్ నారాయణ మూర్తి, పట్టణ అధ్యక్షుడు కొంగనపల్లె మధు, ఎక్స్ ఎంపీటీసీ రామ్మోహన్ యాదవ్, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు నడిగడ్డ నాగేంద్ర, చల అనుదీప్, ప్రిన్సిపాల్ మధు, వార్డు మెంబర్ వెంకటేష్, గండికోట రమేష్, రాజా రవి, బ్యాంకు సీను, రామకృష్ణ, రాజశేఖర్, ఎం. పరమేష్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా టీడీపీ కార్యాలయంలో సందడి నెలకొంది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**దువ్వూరు, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి )** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా దువ్వూరు మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో 25 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన పురస్కరించుకొని 25 దీపాలను వెలిగించి ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవేటి హరికృష్ణ, మాజీ మండలాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు బ్రహ్మాచారి కిసాన్ మోర్చామండల అధ్యక్షులు బాలనాగిరెడ్డి, శ్రీనివాసులు నరేంద్ర రాయల్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

--ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు, సెప్టెంబరు 17 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపాలిటీ పట్టణ స్థాయి సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బనవాసి బసిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేసి, ప్రజా సమస్యలను గుర్తిస్తూ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థితో కలిసి తాను స్వయంగా ప్రచారం చేస్తానని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కూటమి ప్రభుత్వం హామీల అమలు తీరును కూడా ప్రజలకు తెలియజేయాలని సూచించారు.పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పనులు, ప్రజా సమస్యలపై పోరాడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యతతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన తాత, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సేవలను ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గడలలో జనసేన పార్టీ!..





**ఏజెన్సీలో వీస్తున్న జనసేన పార్టీగాలి!..**

**ఆకర్షితులవుతున్న యువత!..**

**ధర్మాతాళ్లగూడెంలో రాష్ట్ర కేబినెట్ మంత్రి కందుల దుర్గేష్ పుట్టిన రోజు వేడుకలు!..**

**జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు!..**

**ములకాల సాయికృష్ణ!..**

**బాగుల అంజన్ రావు!..**

**వి.ఆర్. పురం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఏజెన్సీలో జనసేన పార్టీకి, ఏజెన్సీలోని ప్రతీ ఇంటి గడపలోకి ఇప్పుడిప్పుడే అడుగు పెడుతోందని, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వైపు, యువత దీక్షణగా ఎదురు చూస్తోందని, జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు, జనసేనపార్టీ వీరమహిళ బాగుల ప్రమీల రాణి, స్పష్టం చేశారు.గురువారం రాష్ట్ర కేబినెట్ మంత్రి కందుల దుర్గేష్, పుట్టినరోజు వేడుకలు ఏజెన్సీగిరిజన ప్రాంతమైన ధర్మాతాళ్లగూడెంలో జరిగింది. అనూహ్యంగా చిన్నా పెద్దా, అవ్వా, తాత, యువత, భారీఎత్తున తరలివచ్చారు. కేక్ కట్ చేసి, హార్షద్వానాలు చేశారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నాయకత్వం వర్ధిల్లాలి, జై జనసేన, జై.జై. జనసేన, అంటూ నినాదాలు చేశారు. స్వీట్స్ పంచుకు న్నారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు,ములకాల సాయి కృష్ణ, యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, మాట్లాడు తూ ఏజెన్సీ ప్రాంతంలోఉన్న ప్రతీపేదవారికి ముఖ్యంగా గిరిజన యువతకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అంటే విపరీతమైన ప్రేమాభిమానాలు ఉన్నాయని అన్నారు.ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఏజెన్సీ పై చూపిస్తున్న అమిత మైన ప్రేమకు సాక్ష్యం ఏజెన్సీ ప్రాంతంలో, కొండప్రాంతాల్లో వేస్తున్న రోడ్లేనని వివరించారు. ప్రతీగడపకు వెళ్తామని,ప్రతీ ఇంటిలో జనసేన పార్టీఉందని, దాన్ని ఏలా జనసేన వైపు తిప్పుకోవాలో ఆదిశగా అడుగులు వేడుతున్నామని వివరించారు జెండాపండుగ పేరుతో ప్రతీఇంటికి వెళ్తామని ఆరోజు త్వరలోనే వస్తుందని చెప్పారు. రాష్ట్ర కేబినెట్ మంత్రి కందుల దుర్గేష్, కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్ర కేబినెట్ మంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వం వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మాతాళ్ల గూడెం, యువత పవన్ కళ్యాణ్, అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర కేబినెట్ మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు!..

## పాలు,పండ్లు,బ్రెడ్లు,పంపిణీ చేసిన జనసేనపార్టీ నాయకులు!..

## జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..




**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, జన్మదిన సందర్భంగావరరామచంద్రాపురం, మండల కేంద్రంలోని, రేఖపల్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, పాలు, బ్రెడ్,పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వడ్డిగూడెం పంచాయతీ ధర్మతాళ్ళగూడెం గ్రామంలో సుమారు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది. వారికి జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, జనసేనపార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది.చేరిన వారికి సమక్షంలో కందుల దుర్గేష్, పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ధర్మతాళ్ళగూడెం నాయకులు కుడియం వెంకటేష్,సోందె మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నిజాయితీ, నిబద్ధత ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావం,నేడు ఆయన చేపడుతున్న అభివృద్ధి, గిరిజనులపట్ల ఆయనకి ఉన్న ప్రత్యేక శ్రద్ధ, ప్రేమనుచూసి ప్రజలు జనసేన పార్టీలో చేరడానికి ముందుకు వచ్చారని, రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో చేరికలు ఉంటాయని, పెద్దలు, యువత జనసేన వైపు ఆకర్షణగా చూస్తున్నారని, చెప్పారు. రాబోయే స్థానికఎన్నికలే లక్ష్యంగాముందుకు వెళ్తామని, ప్రజా ధనం సక్రమంగా వినియోగించడంతోపాటు అభివృద్ధిపనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యతఇస్తూ,గ్రామీణ ప్రాంతాల్లోరోడ్లు, తాగునీటి వసతులు, పంచాయతీ మౌలిక సదుపాయాలు రైతులు మరియు పశు పోషకులకు అవసరమైన వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన సూచించారు. గ్రామీణా భివృద్ధి పనులను జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించడం ,పనుల పురోగతిని ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాలు పారదర్శక పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. అభివృద్ధి అంటేకేవలం ప్రకటనలు కాకుండా గ్రామస్థాయిలో ప్రజలకు కనిపించే మార్పు రావాలన్న లక్ష్యంతో పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని, యువత జనసేన పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలఅభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు."నిజాయితీతో కూడిన పాలన, పారదర్శకమైన విధానాలు, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులే,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పాలనా విధానానికి ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు. ధర్మతాళ్లగూడెం గ్రామంలో ఉన్న సమస్యలనుఅధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేదిశగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరమహిళ ప్రమీలా రాణి,మండల యూత్ ప్రెసిడెంట్ పెడపెట్ల పవన్ కళ్యాణ్, మండల కార్యదర్శి బాగుల అంజన రావు, చింతకాయల భవాని శంకర్, మాదిరెడ్డి శ్రీనివాస్,ముంజపు శ్రీరామ్, మాదిరెడ్డి బోసు, దుర్గారావు,నూతనంగా చేరిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి మండలంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి** నంద్యాల జిల్లా ప్యాపిలి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్యాపిలి మండల బీజేవైఎం అధ్యక్షుడు శివ కేశవ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా నాయకుడు కె.సి. మద్దిలేటి,రామచంద్ర నాయుడు తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు




**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి** ప్యాపిలి మండలం కలచట్ల గ్రామంలో వాల్మీకి యువనాయకుడు గుంతకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో, మన ప్రియతమ నేత, భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ సుపరిపాలన పూర్తి చేసుకుని, భారతదేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన సందర్భంగా, ఆయన 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.అలాగే విశ్వకర్మ జయంతి వేడుకలు కూడా జరుపుకొని, శ్రీ కలచట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ నరేంద్ర మోదీ గారి పేరు మీద ప్రత్యేక అర్చన జరిపించడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో దీపాలు వెలిగించడం జరిగింది. తరువాత నరేంద్ర మోదీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి కేక్ కోసి పిల్లలు అందరికి స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆదేవుడు ని కోరుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లోరాజభూపతి, విశ్వనాధ్ యాదవ్, రాఘవేంద్ర, జయరాముడు, శివ లింగడు, తలారి ఆంజనేయులు, గురుస్వామి, దేవగుంట వెంకట్రాముడు, గోపాల్, సంజీవ, నాగ వెంకట శేషయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పిపిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతుల సమావేశం



**దువ్వూరు, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి )** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ కంపెనీ తరపున గురువారం రైతులచే సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం రైతుల కొరకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అమలు వాటి ప్రాముఖ్యత గురించి పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ మేనేజర్ వరప్రసాద్ రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జైకిసాన్ జంక్షన్ మేనేజర్ శ్రీనివాస్ మరియు మేధా ఆగ్రో ప్రొడక్ట్ మరియు సర్వీసు ప్రొప్రైటరీ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగాపాలకొల్లులో 'ఆశీర్వాద దీపం'



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవకు కృతజ్ఞతగా మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తొలుత బీజేపీ శ్రేణులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. దేశ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ ఇంచార్జ్ శ్రీమతి రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమై పనిచేస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మోదీకి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ సేవలో నరేంద్ర మోదీకి మరింత శక్తి, ఆయురారోగ్యాలు కలుగ చెయ్యాలని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమంలో అంగర రామ్మోహనరావు,ఉన్నమట్ల కబర్ధి,రావూరి సుధ,జీవి,పెట్చెట్టి బాబు,తుల రామలింగేశ్వరరావు, కోడి విజయభాస్కర్, యర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్,అల్లూరి పద్మవర్మ, వేరుకొండ దుర్గాప్రసాద్, గవర పవన్ నాయుడు, మీసాల రామచంద్ర రావు, నాళం బాబీ, ధనాని సూర్య ప్రకాష్, సిదగం సురేంద్ర మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, కోరాడ సూరిబాబు, యడ్ల జగన్నాథం,ఇంకొండ శేషాద్రి భీమనాధం సత్యనారాయణ, పెండ్యాల భవానీ తదితరులు పాల్గొన్నారు.

# 2007--08లో అసైన్మెంట్ పట్టాలు పొందిన వారికి భూములు చూపించాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** 2007--08 సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా అసైన్మెంట్ పట్టాలు పొందినప్పటికీ, ఇప్పటివరకు తమకు కేటాయించిన భూముల ను క్షేత్రస్థాయిలో చూపించకపోవడంతో పలుగురాళ్లపల్లె, జోకుపల్లె గ్రామాలకు చెందిన పలువురు పేద పట్టాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సంబంధిత తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి, 2007--08లో అసైన్మెంట్ పట్టాలు పొందిన ప్రతి లబ్ధిదారుడికి వారి పట్టాలో పేర్కొన్న భూమిని గుర్తించి, సర్వే చేసి హద్దులు చూపించి, భూమిపై హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం పేద, భూమిలేని కుటుంబాలకు సాగు చేసుకునేందుకు భూమిని కేటాయిస్తూ అసైన్మెంట్ పట్టాలు జారీ చేసినప్పటికీ, పట్టాలు పొందిన సంవత్సరాలు గడుస్తున్నా భూమి ఎక్కడ ఉందో స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు. కొంతమంది పట్టాదారులు తమకు కేటాయించిన భూమిని గుర్తించలేకపోవడంతో సాగు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు.పలుగురాళ్లపల్లె, జోకుపల్లె గ్రామాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులు, అసైన్మెంట్ రిజిస్టర్లు, పట్టా పత్రాలు, సంబంధిత సర్వే నంబర్లను అధికారులు పూర్తిస్థాయి లో పరిశీలించాలని ప్రభాకర్ కోరారు. ప్రతి లబ్ధిదారుడి పట్టాను పరిశీలించి, సర్వే నంబర్, విస్తీర్ణం, భూమి ఉన్న ప్రదేశం, నాలుగు హద్దులు స్పష్టంగా నిర్ధారించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు భూమిని చూపించాలని అన్నారు.పట్టాలు చేతిలో ఉన్నా భూమి ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడటం వల్ల లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను సాంకేతి కంగా, రికార్డుల ఆధారంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.అసైన్మెంట్ పట్టాలు పొందిన కుటుంబాల్లో అనేక మంది ఆర్థికంగా వెనుకబడినవారని, తమకు కేటాయించిన భూమిని సాగు చేసుకుని కుటుంబాలను పోషించుకోవాలనే ఆశతో ఉన్నారని తెలిపారు. అలాంటి పేదల సమస్యను రెవెన్యూ అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని ప్రత్యేక సర్వే నిర్వహించాలని కోరారు.పలుగురాళ్లపల్లె, జోకుపల్లె గ్రామాల్లో 2007--08లో అసైన్మెంట్ పట్టాలు పొందిన లబ్ధిదారులందరి నీ గుర్తించి, వారి పట్టాల ఆధారంగా భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అవసరమైతే గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల సమక్షంలో భూములను చూపించించి హద్దులు ఏర్పాటు చేయాలనీ వారు కోరారు. పట్టాలు ఉన్న ప్రతి పేద కుటుంబానికి వారి భూమిని చూపించి హద్దులు నిర్ణయించి, రెవెన్యూ రికార్డుల్లో స్పష్టమైన వివరాలు నమోదు చేసే వరకు సమస్యను పరిష్కరించినట్లు భావించ రాదని ఆయన అన్నారు.అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించి, పలుగురాళ్ల పల్లె, జోకుపల్లె గ్రామాల అసైన్మెంట్ పట్టాదారులకు న్యాయం చేయాలని సిపిఐ తరఫున డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బాధిత పట్టాదారులతో కలిసి తదుపరి దశలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమరెడ్డి పల్లి నారాయణ పలుగురాళ్లపల్లె జోకుపల్లి పట్టాదారులు పాల్గొన్నారు

# సంపూర్ణ అక్షరాస్యత సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**- పొందూరు మండల అక్షర ఆంధ్ర వాలంటీర్లకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అక్షర ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ కోరారు. పొందూరు మండలంలో అక్షర ఆంధ్ర వాలంటీర్లకు పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని నిరక్షరాస్య వయోజనులను గుర్తించి, వారికి దశలవారీగా విద్యను అందించే బాధ్యతను మహిళా సంఘాలు, ఉపాధి హామీ శ్రామికుల గ్రూపులు తీసుకోవాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అక్షర జ్యోతిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.వాలంటీర్లుగా బాధ్యతాయుతంగా పనిచేసే ఓర్పు, సహనం, క్రమశిక్షణ కలిగిన వారిని గుర్తించి, ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను ట్యాగ్ చేయాలని సూచించారు.వంద రోజుల పాటు రోజుకు ఒక గంట చొప్పున నిరక్షరాస్యులకు అను కూలమైన ప్రదేశాల్లో బోధన అందించాలని తెలిపారు.అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీ ర్లు స్వచ్ఛందంగా సేవలంది స్తున్నారు ,వారికి ఎలాంటి పారితోషికం ఉండదు ,అయిన ప్పటికీ సమాజంలో అక్షరాస్యత పెంపొందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన ప్రతి వాలంటీర్‌ను అభినందిస్తున్నాను అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వయోజన విద్యాశాఖ ద్వారా ఎంపీడీవో కార్యాలయాలకు పంపిణీ చేసిన పుస్తకాలను అక్షర ఆంధ్ర వాలంటీర్లకు ఎమ్మెల్యే కూన రవికుమార్ అందజేశారు. ప్రతి లెర్నర్‌కు ఒక పుస్తకం చొప్పున అందించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాహిని వాసుదేవరావు, ఏపీవో పైల శ్రీనివాస రావు ,ఏపీఎంలు ఆర్. రమణమూర్తి, గురుగుబిల్లి శ్యామలరావు,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక, సీసీలు, వీఓఏలు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌతాళంలో జాప్ జిల్లా కార్యవర్గ సమావేశం

**:-జాప్ మండల అధ్యక్షుడిగా మంజునాథ్ ఏకగ్రీవ ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్.**

**:- కోశాధికారిగా ఈరన్న రాష్ట్ర అధ్యక్షులు రవితేజ చేతులు మీదుగా ప్రమాణస్వీకారం**

**:-ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు అధికారులు**







**కౌతాళం, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రంలో గురువారం రోజు జాప్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మొదట రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి వైయస్సార్ సర్కిల్ కూడలి నుండి ప్రధాన రహదారి వివిధ ర్యాలీగా వాసవి కళ్యాణమండపం రావడం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు అన్ని పార్టీ నాయకులు కలిసి నిర్వహించారు. జర్నలిజం గురించి వాటి కష్టాలు గురించి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌతాళం మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు మండలంలోని పత్రిక విలేకరులు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా మంజునాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీకి ముఖ్య అతిథిగా జాబ్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ జిల్లా అధ్యక్షులు సునీల్, రాష్ట్ర సభ్యుడు సుధాకర్ పాల్గొన్నారు వీరి సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చెన్న బసప్ప, బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ, సొసైటీ చైర్మన్ వెంకట




పతి రాజు, టౌన్ అధ్యక్షులు రాజనందు, మాజీ సర్పంచ్ పాల్ దినకర్, కురువ వీరేష్, రాత్రికి మాజీ సర్పంచ్ చంద్రన్న, వైసీపీ నాయకులు ఏకాంబరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, సక్రి తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు నూతన కమిటీలో భాగంగా గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్, ఉపాధ్యక్షులుగా శరణ బసవ సిద్ధ వలిభాష, లింగేష్, వంశీ, ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్, కోశాధికారిగా ఈరన్న, సహాయ కార్యదర్శి నారాయణ, కాశీం గౌరవ సలహాదారులుగా చౌదరి బసవరాజ్, విజయ్, అంజి, కార్యవర్గ సభ్యులుగా రమేష్ ఉమేష్, సభ్యులుగా ఖాదర్ బాషా, ముదుకప్ప, జెట్టెప్ప గా ఎన్నుకున్నారు.

## మేడేపల్లి పంచాయతీ లో చెత్త సేకరణ, వీధి లైట్ల పునరుద్ధరణ





**వేలేరుపాడు : 17 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు మండలం మేడేపల్లి పంచాయతీ పరిధిలోని తొమ్మిది గ్రామాలలో చెత్త సేకరణ, వీధి లైట్ల పునరుద్ధరణ కార్యక్రమ ఏర్పాట్లు జరుగుతున్నట్లు పంచాయతీ సెక్రటరీ తాటి లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలియజేసారు, గ్రామాలలో పరిశుభ్రత గురించి తరచూ ప్రజలకు సూచనలు ఇస్తూ చెత్తను ఎక్కడ పడితే వేయకుండా కేవలం పంచాయతీ కార్మికులు వచ్చి తీసుకు వెళ్తారని వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, చెత్త నుండి సంపద తయారీ, వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ విధానాన్ని ఎలా చేస్తారో వివరిశీచమన్నారు, దానిని తిరిగి వ్యవసాయం లో రైతులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో వివరించారు.

## మోదీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు సైకిల్ రిక్షాల పంపిణీ చేసిన - గురురాజారావు దేశాయ్




**ఎమ్మిగనూరు, సెప్టెంబరు 17 (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు అక్కమతోట రామకృష్ణ సూచనలతో, జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో వికలాంగులకు 20 సైకిల్ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులకు అండగా నిలిచి వారి స్వావలంబనకు తోడ్పడటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మోదీ జన్మదినోత్సవం సందర్భంగా ఆశీర్వాద దీపం కార్యక్రమం

**- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ప్రధాని మోదీకి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి, దేశ సేవలో మరింత మరింత శక్తిని అందించాలని ఆకాంక్షిస్తూ ఈ ఆశీర్వాద దీపం కార్యక్రమం నిర్వహించినట్లు రమణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సునీల్ కుమార్ విడుదల కోసం 1001 కొబ్బరికాయలు కొట్టిన మిథిన్



**తాళ్లపూడి, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి న్యూస్** ఏలూరు జిల్లా వైసీపీ పార్లమెంట్ ఇన్చార్జ్ కారుమూరి సునీల్ కుమార్ త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ జంగారెడ్డి గూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురవాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కరుటూరి మిదిన్ చక్రవర్తి ఆధ్వర్యంలో 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కూటమి ప్రభుత్వం సునీల్ కుమార్ ను అక్రమంగా అరెస్టు చేసి మూడు నెలలు అవుతోందని తండ్రి నాగేశ్వరరావును కూడా అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు.ఇలాంటి కక్షపూరిత రాజకీయాలకు వైసీపీ శ్రేణులు భయపడబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరుటూరి బాలస్వామి, జయలక్ష్మి, శ్రవణ్, సాయిలు స్వాతి, దొప్పసాని కృష్ణమూర్తి, కాకాని బాలస్వామి, మానుకొండ వంశీ, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని, ఐఆర్ ను వెంటనే ప్రకటించాలి

**- ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి**



**దువ్వూరు, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 12వ పిఆర్సీని, 30శాతం మధ్యంతర బృతి ని వెంటనే ప్రకటించాలని గురువారం ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి శ్యామసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల లోని ఉపాధ్యాయులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ఈ సందర్బంగా ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల పరిష్కారానికి కృషిచేయలేదన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కు జులై 2023 నుంచి 12వ వేతన సవరణ సంఘాన్ని అమలు చేయాల్సి ఉండగా మూడు సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు పి ఆర్ సీ కమీషన్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు.వెంటనే 12వ పి ఆర్ సీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని, 30% శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2022 నుంచి సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.11వ పి అర్సీ బకాయిలను , డి ఎ బకాయిలను చెల్లించాలని,సిపియస్ విధానాన్ని రద్దుచేసి ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2010 కి ముందు విధుల్లో చేరిన ప్రభుత్వ టీచర్లను టెట్ నుంచి మినహాయించేలా పార్లమెంట్ లో విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల న్నారు. బోధనకు ఆటంకం కలిగించే అనవసరమైన యాప్ లను, ఆన్ లైన్ కార్యక్రమాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. జిల్లాల విభజనకు ముందే పదోన్నతులను చేపట్టాలన్నారు, టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు.అర్హతలు కల్గిన స్కూల్ అసిస్టెంట్ లకు జూనియర్ లెక్చరర్ లుగా పదోన్నతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,దువ్వూరు మండల అధ్యక్ష, కార్యదర్సులు నారాయణరెడ్డి,సుభాన్,జిల్లా కౌన్సిలర్లు దామోదర్,జగన్నాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై దౌర్జన్యాలు, అక్రమ కేసులు అరికట్టాలి

**పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలి**

**ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి**

**ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా,**



**కర్నూలు,సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి, ప్రతినిధి )** జర్నలిస్టుల పై రోజు రోజు కు దాడులు,దౌర్జన్యాలు,అక్రమ కేసులు పెరిగి పోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి అరికట్టాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు,ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు సుధన్,జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి కోరారు. పత్తికొండ విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు ను దుర్భాషలాడిన జయన్న పై చర్యలు తీసుకోవాలని, ఐ న్యూస్ రిపోర్టర్స్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, లెనిన్ బాబు,నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి,డీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బీ రంగస్వామి,ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత వారం రోజుల క్రితం పత్తికొండ మండలం పందికోన గ్రామంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడమే కాకుండా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారన్నారు. పోలీసులు ఇరు వర్గాలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారన్నారు.ఈ విషయం తెలుసుకున్న విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు వార్తా కవరేజ్ కోసం పత్తికొండ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారన్నారు.ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు స్టేషన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో అక్కడ ఉన్న అర్బన్ సీఐ జయన్న ఆయనను బయటకు వెళ్లాలని సూచించారని,తాను జర్నలిస్టునని నాగరాజు చెప్పినప్పటికీ వినకుండా నానా దుర్భాషలాడడమే కాకుండా మెడపట్టి నెట్టివేయడం బాధాకరం అన్నారు.వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన జర్నలిస్టుతో ఒక పోలీస్ అధికారి ఈ విధంగా ప్రవర్తించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఇటీవల మంత్రి ఫరూక్ కుమారుల మీద వార్తలు ఇచ్చిన ఐ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ బసవరాజు,రిపోర్టర్స్ సురేష్, నాగ చంద్రుడు పై కేసులు బనాయించి రిమాండ్ కు పంపడం జరిగింది. వాస్తవానికి వార్తల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఖండన ఇచ్చుకోవచ్చు. లేదా పరువుకు నష్టం కలిగింది అని భావిస్తే పరువు నష్టం దావా కూడా వేయవచ్చు.కానీ అవేవీ పాటించకుండా అధికారం ఉపయోగించి రిపోర్టర్స్ పై కేసులు పెట్టి రిమాండ్ కు పంపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, పత్రికా స్వేచ్ఛ కు విఘాతం కలిగే అంశం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. అనంతరం డీఆర్ఓ వెంకట నారాయణమ్మ కు వినతి పత్రం అందజేచేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టు లు సత్యనారాయణ గుప్తా,ఆర్టీవీ హుస్సేన్,ఖలీల్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ నాగేశ్వర రావు, మల్లికార్జున,శ్రీనాథ్ రెడ్డి, ఇస్మాయిల్,సుధాకర్,హుస్సేన్, రఘు, శేఖర్,గంగాధర్,రమేష్ రెడ్డి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం







**కౌతాళం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏపీసీ వారి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా కౌతాలం మండలం మదిరే గ్రామంలోని ఎంపీ యుపిఎస్ , మల్లనహట్టి గ్రామంలో ఎంపీ యుపిఎస్ , ఎర్రిగేరి జడ్.పి.హెచ్.ఎస్ , ఎంపీ యుపిఎస్ , గోతుల దొడ్డి,పాఠశాలలో సీజనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌతాలం మండల మదిరే గ్రామంలో విద్యాశాఖ అధికారి- ఎంఈఓ 2 వి. శోభారాణి మరియు డిప్యూటీ డి వై ఈ ఓ జి. రాజేంద్ర ప్రసాద్ సార్ మేడమ్ మరియు హెచ్ఎం మహమ్మద్ షరీఫ్ సార్ పాల్గొని సీజనల్ హాస్టల్ ను ప్రారంభించారు. అలాగే గ్రామంలో టీడీపీ నాయకులు పంపారెడ్డి తాత మరియు గ్రామ పెద్దలు గ్రామ యూత్ నాయకులు టీడీపీ గ్రామ అధ్యక్షుడు పాల్గొన్నారు.ఎర్రిగేరి జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం రమేష్ నాయుడు సార్,ఎంపీపీ స్కూల్ . హెచ్ఎం కె. శ్రీ కాంత్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు యస్. గిడ్డయ్య యూత్ నాయకులు,కే. ఆంజనేయులు టీడీపీ సీనియర్ నాయకులు ,సి. బీ మేషూ,జి.రామలింగప్ప,యస్. బసవ రాజు టీడీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు. మల్లనహట్టి గ్రామం నందు ఎంపీ యుపిఎస్ స్కూల్ సీజనల్ హాస్టల్ ప్రారంభం హెచ్ఎం వైబి బసవరాజు , మరియు టీడీపీ నాయకులు పి. మాధవ రెడ్డి సీనియర్ నాయకులు మరియు పి. లక్ష్మన్న.బి. చిన్న హనుమప్ప. హుస్సేన్ పాల్గొన్నారు. గోతుల దొడ్డి గ్రామంలో సీజనల్ హాస్టల్ ప్రారంభం హెచ్ఎం విరేష్ మరియు టీడీపీ గ్రామ నాయకులు గోవిందు గ్రామ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీజనల్ హాస్టల్ ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. ముఖ్యంగా వలస వెళ్లే కుటుంబాలకు చెందిన పిల్లలు విద్యకు దూరం కాకుండా, మైగ్రేషన్ కారణంగా డ్రాప్‌అవుట్స్‌కు గురికాకుండా నిరంతరం విద్యను కొనసాగించేలా సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలు తమ చదువును కొనసాగిస్తూ ఉన్నత విద్యను అభ్యసించేలా ఈ కాలానుగుణ హాస్టల్ ఎంత గానో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు.అదేవిధంగా ఎంఈఓ -2 వి . శోభారాణి మేడమ్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు సీజనల్ హాస్టల్ గురించి అవగాహన కల్పించడంతో పాటు, టిఫిన్, రాత్రి భోజనం మరియు రోజు పాఠశాలకు హాజరై తమ విద్యను కొనసాగించాలని సూచించారు మదిరి -జాన్సీ లక్ష్మి గ్రూప్, మల్లనహట్టి జ్యోతి గ్రూప్, ఎర్రిగేరి - రాజా రాజేశ్వరి స్వయం సహాయక సంఘం, నరసింహ స్వామి గ్రూప్, గోతులదొడ్డి రాజ సెల్ఫ్ గ్రూపు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, మరియు , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మెంబెర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**బేతంచర్ల, సెప్టెంబర్ 17:(ప్రజా జ్యోతి)**బేతంచర్ల పట్టణంలోని వాల్మీకి ఫంక్షన్ హాల్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండల పరిధిలోని విశ్వబ్రాహ్మణులు ఏకమై ఐదో విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు ఆచారి, బ్రహ్మ ఆచారి, వెంకటేశ్వర ఆచారి, చంద్రశేఖర ఆచారి, శేఖర్ ఆచారి తదితరులతో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణుల కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా భక్తులు, నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బేతంచెర్లలో గణనాథుడికి ఘన వీడ్కోలు

**75 విగ్రహాలతో వైభవంగా నిమజ్జన శోభాయాత్ర**

**మార్మోగిన 'గణపతి బప్పా మోరియా' నినాదాలు.. కిక్కిరిసిన పురవీధులు**

**లడ్డూలకు లక్షల్లో ధర.. 4 వేల మందికి అన్నదానం**

**బేతంచెర్ల, సెప్టెంబర్17,(ప్రజా జ్యోతి)**వినాయకుడికి ఘన వీడ్కోలు పలికారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బేతంచెర్ల పట్టణంలో శ్రీ గణేష్ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 75 వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర గురువారం కన్నులపండువగా సాగింది. పట్టణ పురవీధులు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోగా.. యువత కేరింతలు, డప్పుల మోత, మంగళవాయిద్యాలు, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మార్మోగాయి. రంగులు చల్లుకుంటూ యువకులు చేసిన సందడి ఉత్సవాలకు మరింత శోభను తీసుకొచ్చింది.స్థానిక చెన్నకేశవస్వామి ఆలయం వద్ద గణేష్ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు జెండా ఊపి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. పాతబస్టాండ్, అమ్మవారిశాల, చెన్నకేశవస్వామి ఆలయం, గారిపేట, మెయిన్ బజార్, ప్రధాన రహదారి మీదుగా శోభాయాత్ర కొనసాగింది. వివిధ మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గేయాలు, వివిధ వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం కర్నూలు రహదారిలోని వినాయక ఘాట్ వద్ద గణనాథులను నిమజ్జనం చేశారు.

**లడ్డూలకు లక్షల్లో ధర**

వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలు కూడా ఆసక్తికరంగా సాగాయి. చెట్టిపేటలోని శ్రీరామ గణేష్ ఉత్సవ మండలి లడ్డూను బన్నూరు సోదరులు సుబ్రహ్మణ్యం, మనోహర్ రూ.1.18 లక్షలకు దక్కించుకున్నారు. సర్వజన గణేష్‌కు సంబంధించిన సుమారు 65 కిలోల



లడ్డూను రామనాయుడు, మనోహర్, మధుసూదన్‌రావు, సతీష్, సోమశేఖర్, ప్రసాద్, మోహన్, సుబ్బారావు, మధు, వెలకటేష్ తదితరులు కలిసి రూ.2.87 లక్షలకు దక్కించుకున్నారు. అంగళ్ల బజారులో ఆర్యవైశ్య యువకులు నిర్వహించిన లడ్డూ వేలంపాటలో వెంకటరమణ, సుధీర్, మురళీమోహన్ రూ.1.40 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

**అడుగడుగునా అన్నదానం**

వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీ గణేష్, బైటిపేట శ్రీరామ గణేష్, ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన బోళా గణేష్, శివ గణేష్, సర్వజన గణేష్ మండపాలతో పాటు సంజీవనగర్, హనుమాన్‌నగర్ కాలనీల్లో భక్తులకు అన్నదానం చేశారు. శివ గణేష్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో సుమారు 4 వేల మందికి అన్నదానం నిర్వహించారు.

**పల్లకిలో గణనాథుడు**

సంజీవనగర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు సంప్రదాయబద్ధంగా వినాయక విగ్రహాన్ని పల్లకిలో కొలువుంచి మంగళవాయిద్యాల నడుమ నిమజ్జనానికి తరలించారు.



మహిళల భక్తి, యువత ఉత్సాహంతో శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిమజ్జన వేడుకలకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ప్రధాన వీధులన్నీ జనసంద్రంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ డి. వెంకటేశ్వరరావు ఎస్ఐ రమేష్ బాబు, మరో ఆరుగురు ఎస్ఐలు, సుమారు 100 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ నాగమణి, నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, గణేష్ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు హుస్సేన్‌రెడ్డి, మారుతీకృష్ణ, బుగ్గన చంద్ర మౌళీశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగమోహన్, నాగేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మురళీకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ విశ్వకర్మ జయంతి

**తాళ్లపూడి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కందగిరి గౌతం శర్మ బ్రహ్మత్వంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇదే రోజు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు కావడంతో బిజెపి జిల్లా మండల నాయకులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపార వేత్త అముజూరీ సూర్యనారాయణ మాట్లాడుతూ వీరబ్రహ్మం ఆలయం నిర్మాణం నిమిత్తం ఆయన సుమారు 10 లక్షల రూపాయలు విలువ చేసే 50 గజముల స్థలం ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించినందుకు మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు కడలి కిరణ్ కుమార్ స్థల ధాత ఆముజూరి సూర్యనారాయణకు సంఘం తరుపున కృతజ్ఞతలు



తెలిపారు. కిరణ్ మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ జయంతి ఒక్క విశ్వబ్రాహ్మణులకు కాదని ప్రతీ చేతి వృత్తి పనివారు కూడా విశ్వకర్మ జయంతి ఉత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కడలి కిరణ్ కుమార్, ముతోజు మురళి, నాగుమల్లి మహేష్, కాశీ ప్రసాద్, పట్నాల సతీష్, గానుగుల వరహాలు, పట్నాల సూరిబాబు, సింహాద్రి జనార్ధన్ రావు, నామన పరమేశ్వర రావు, ఉడత వీరేంద్ర, ఇందుగుల రామ కృష్ణ, గోకవరపు రవి, లకంసాని ప్రసాదు, ఒంబోలు పోసి బాబు, అముజూరీ సూర్యనారాయణ, నీలి శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు, పలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సూపర్వైజర్స్ పద్మావతి సరస్వతమ్మ ఆధ్వర్యంలో

**వెల్దుర్తి సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** వెల్దుర్తి సెక్టార్ 1a 2 శ్రీరంగాపురం సచివాలయం గువ్వలకుంట్ల గ్రామం శ్రీరంగాపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించడం జరిగినది చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేశారులి తల్లులకు గర్భవతులకు ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రోటీన్లు విటమిన్లు ఎక్కువ దొరికే చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు ఎక్కువ తీసుకోవడం వల్ల గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు రోగ నిరోధక శక్తి పుష్కలంగా ఉంటుంది అందువలన అనారోగ్యంగా బారినపడుకున్న చూసుకుంటుంది అని తెలియజేయడమైనది అదేవిధంగా ఆహార వైవిధ్యత అంగన్వాడీ కేంద్రంలో వేడివేడి భోజన వసతులు కల్పించడం యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్నటు వంటి వివిధ సేవల గురించి వివరించి మరియు పోషకాహారం



యొక్క ప్రాధాన్యత వైవిధ్యత ప్రజల భాగస్వామ్యం ఏ విధంగా ఉండాలి. బిడ్డలకు ప్రేమతో ప్రేరణతో అంగన్వాడి కేంద్రంలో తల్లులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో



అంగన్వాడి కార్యకర్త సంధ్య పద్మావతి గౌతమి సుమలత శ్రీరంగాపురం ఎమ్మెస్ కే ఇ,నస్రీన్ ఏఎన్ఎం జగదీశ్వరి ఆశ వర్కర్ కళావతి టీచర్ అనీఫ్ భాష పాల్గొనడం జరిగింది


# మహిళలకు సఖి కేంద్రం కొండంత భరోసా ఇవ్వాలి

**బాధితులకు తక్షణ రక్షణ కౌన్సెలింగ్ వసతి**

**కల్పించాలి కలెక్టర్ వినోద్‌కుమార్**

**బాపట్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గృహహింస, వేధింపులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు సఖి వన్‌స్టాప్ సెంటర్ అండగా నిలిచి రక్షణ, మనోధైర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి సూచించారు. గురువారం సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన దస్త్రాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.

కేంద్రానికి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి బాధిత మహిళలకు తక్షణ సహాయం, రక్షణ, అవసరమైన వసతి కల్పించాలని ఆదేశించారు. మహిళలకు ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకాన్ని కల్పించడం సఖి కేంద్రం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. బాధిత మహిళలతో పాటు వారి కుటుంబ సభ్యులకు సమర్థవంతమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమనే విషయంపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఏడో వార్డు అక్బర్‌పేటలోని అంగన్వాడీ కేంద్రం,216ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా వారి ఎదుగుదల, ఎత్తు, బరువు ఉన్నాయా లేదా పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవచేతన్ యాప్‌లో పిల్లల ఆరోగ్య వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. పిల్లల్లో ఎదుగుదల లోపాలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మూడేళ్ల బాలిక వాగ్దేవి ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. బాలిక తల్లితో మాట్లాడి పుట్టినప్పటి నుంచి ఆరోగ్య, ఎదుగుదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు, వివరాల నమోదు ప్రక్రియపై



అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఎస్.సువర్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ బాపట్ల టౌన్ సిఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి.



సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ గారు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ గారు మాట్లాడుతూ... శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్‌ను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని పేర్కొన్నారు. కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ భగవాన్ జీవితం ద్వారా నేర్చుకోవచ్చున్నారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ తమ నైపుణ్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న శిల్పులు, చేతివృత్తుల కళాకారులకు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గొప్ప ప్రేరణగా నిలుస్తారన్నారు. వివిధ వృత్తుల్లో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ విశ్వకర్మ భగవాన్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు జావేద్, నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

## కామవరం గ్రామంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**కౌతాళం, సెప్టెంబర్ 17** ప్రజా జ్యోతి భారతదేశ ప్రధాన నరేంద్ర మోడీ గారి 76వ జన్మదిన వేడుకలకు ఘనంగా నిర్వహించడం జరిగినది కామవరం గ్రామం పంచాయతీ నందు ముఖ్య నాయకులు కూటమి తరపున కొవ్వొత్తులు వెలిగించడం జరిగినది భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవం శుభ సందర్భంగా ఈరోజు కామవరం గ్రామం పంచాయతీ నందు కూటమి నాయకులు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి.



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్17 (ప్రజా జ్యోతి ):** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా ఎమ్మిగనూరులో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయం నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు బీజేపీ, జనసేన నాయకులు, ఎన్డీఏ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం 76వ జన్మదినం సందర్భంగా దీపాలు వెలిగించి, పి ఎం ఏ వై గృహాలు, అన్నదాత సుఖీభవ తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లయ్య, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, బీజేపీ ఎమ్మిగనూరు అసెంబ్లీ కో-కన్వీనర్, జనసేన మరియు టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొర్ర సోములు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం కే.జీ.హెచ్ లో చికిత్స.

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త పంచాయతీ ఉపాధ్యక్షుడు కొర్ర సోములు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల కాలంలో విశాఖపట్నం కే.జీ.హెచ్ఆసుపత్రిలో వైద్య చికిత్సలు నిమిత్తం చేరి చికిత్స పొందుతున్నారు.రెండు రోజుల నుండి సమస్య తీవ్రం కావడంతో సోములు పరిస్థితి విషమంగా మారినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. పార్టీ పెద్దలు చొరవ చూపి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు








**సేవా సంకల్ప అభియాన్'తో నెల**

**రోజుల పాటు సేవా కార్యక్రమాలు**

**గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి 'మన ఊరు--మన జెండా**

**కూనవరం, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** కూనవరం మండలం భీమవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ప్రజాసేవలో 25 ఏళ్ల చారిత్రాత్మక ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'మన ఊరు--మన జెండా'కు శ్రీకారం గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 'మన ఊరు--మన జెండా' కార్యక్రమంలో భాగంగా భీమవరం గ్రామంలో బీజేపీ పతాకాన్ని ఆవిష్కరించి జెండా ఎగురవేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, పాయం వెంకయ్య పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నోముల సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయాం సుధారాణి, ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, బాబు చూడబోయిన వెంకన్న, యువమోర్చా అధ్యక్షుడు పూనెం సురేష్, దళిత మోర్చా అధ్యక్షుడు కొవ్వల రాజా, బీవీఎస్ నారాయణ, ఉపాధ్యాయుడు పూనెం ప్రసాద్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా పేద కుటుంబాలకు గోపిశెట్టి శ్రీను చేయూత

**--10 కుటుంబాలకు రూ.లక్ష నిత్యావసర సరుకులు అందజేత**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు గ్రామంలో పేద కుటుంబాలకు చేయూత అందించారు.జనసేన నాయకుడు గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో తన సొంత నిధులతో 10 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారుఒక్కో కుటుంబానికి సుమారు రూ. 10 వేల విలువైన నిత్యావసర సరుకులను అందించారు. పేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గోపిశెట్టి శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మోర్తా వీరబాబు,బొబ్బర ప్రసాద్,తేజోమూర్తుల పవన్ కుమార్ తదితర జన సైనికులతో పాటు బీజేపీ నాయకుడు వెలుగూరి హరే రామ్,ముప్పన బోయిన ఏసుబాబు,మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై భారీ కొండచిలువ మృతి



**ఎటపాక, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం చోడవరం పరిధిలోని జాతీయ రహదారి పక్కన గురువారం సాయంత్రం సుమారు ఐదు అడుగుల పొడవున్న భారీ కొండచిలువ మృతి చెంది కనిపించింది. కొండచిలువ తలపై బలమైన గాయం ఉండటంతో, రహదారి దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందా.. లేక ఎవరైనా కొట్టి చంపారా అనే విషయం తెలియరాలేదు. ఇటీవల గోదావరి నదికి వచ్చిన వరదల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల నుంచి కొండచిలువ కొట్టుకొచ్చి, చోడవరం పరిధిలోని అటవీ పొదల్లోకి చేరి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. జాతీయ రహదారి సమీపంలో ఇంత భారీ కొండచిలువ మృతి చెంది కనిపించడంతో పరిసర ప్రాంతాల్లో మరికొన్ని కొండచిలువలు సంచరిస్తున్నాయా అనే ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సమీప అటవీ, మైదాన ప్రాంతాల్లో పశువులు, గొర్రెలు, మేకలను మేపే కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. రహదారి పక్కన భారీ కొండచిలువ పడి ఉండటాన్ని చూసేందుకు స్థానికులు, బాటసారులు ఆసక్తిగా గుమిగూడారు. సమాచారం అందుకున్న స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో ఎఫ్ఆర్ఓ మూర్తి, డిప్యూటీ రేంజర్ అశ్విని కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని కొండచిలువ మృతిపై వివరాలు సేకరిస్తున్నారు. మృతికి అసలు కారణం అధికారుల పరిశీలన అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన

**మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం**

**పాల్గొన్న ప్రిన్సిపాల్ శారద,మున్సిపల్ అధికారులు**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం పట్టణంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాలలో మున్సిపల్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారద,ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు సూచించారు.తడి చెత్త,పొడి చెత్త,ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేర్వేరుగా విభజించి నిర్దేశించిన చెత్త బుట్టల్లో వేయాలని అవగాహన కల్పించారు.పాత దుస్తులను బయట పడేయకుండా తిరిగి వినియోగించుకోవడం లేదా అవసరమైన వారికి అందించడం ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చని తెలిపారు.తగ్గించడం,పునర్వినియోగం,పునరుద్ధరణ అనే సూత్రాలను పాటించాలని సూచించారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ శారద కోరారు.అనంతరం విద్యార్థులు పరిశుభ్రమైన,పచ్చని,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఆర్. శంకర్,మున్సిపల్ అధికారులు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ.... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్





**కౌతాళం, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించిన తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్....కౌతాళం: భారతదేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవం శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ఆధ్వర్యంలో ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా దీపాలతో ఆయన 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున, ఏకధాటిగా 25 సంవత్సరాల ప్రజా పరిపాలనలో దేశం కోసం సేవలందిస్తున్నందున ఆశీర్వాద దీపం కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించామని అడివప్ప గౌడ్ తెలిపారు. దేశం అభివృద్ధి బాటలో పయనించాలంటే నరేంద్ర మోదీతోనే సాధ్యమని అన్నారు. నరేంద్ర మోదీ పై ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని, దేశ ప్రజల దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సేవకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే సత్యప్రభ 'ఆశీర్వాద్ కా దియా'

**--మోదీ జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం వెలిగించిన ఎమ్మెల్యే సత్యప్రభ**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** దేశ ప్రజా సేవలో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతగా,ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా దీపం వెలిగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.గత 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు,సంపూర్ణ ఆరోగ్యం,మరింత శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## విశ్వకర్మల నైపుణ్యానికి ఆధునికత జోడించాలి

**సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూనే సాంకేతికతతో ముందుకు సాగాలి కలెక్టర్ నాగరాణి**



**భీమవరం సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తరతరాలుగా కొనసాగుతున్న విశ్వకర్మల సంప్రదాయ చేతివృత్తులు, శిల్పకళలను పరిరక్షించడంతో పాటు ఆధునిక సాంకేతికతను జోడించి మరింత అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. విశ్వకర్మ వృత్తిదారుల నైపుణ్యానికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృత్తిదారులు, శిల్పకారులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణం, ఆర్థిక పురోగతిలో విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని వృత్తిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. సంప్రదాయ నైపుణ్యానికి ఆధునిక పరిజ్ఞానం తోడైతే కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. విశ్వకర్మ జయంతి ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత, కృషి, నైపుణ్యంపై స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని కలెక్టర్ ఆవిష్కరించి నివాళులర్పించారు. అసమానతల నిర్మూలన, మహిళా విద్య, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పి.గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, చేనేత,జౌళి, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**లక్ష్మీపురంలో 'ఆశీర్వాద్ కా దియా'**

**దీపాలు వెలిగించి కూటమి నేతల ప్రత్యేక ప్రార్థనలు**

**ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్ష**



**ఎటపాక, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ కూటమి నాయకులు 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి, ప్రగతి, సుసంపన్నత వైపు పయనించాలని కోరుకున్నారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మొల సతీష్, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, నాయకులు ఉండేటి వెంకన్న, కొట్టే రవీంద్ర, కణితి దానియేలు, కణితి ప్రదీప్, వల్లాల గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సేవా కార్యక్రమం

**-మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సూచనల మేరకు హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ**

**-మోదీ జన్మదినాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలి -- హరీష్ బాబు**

**-విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తాం -- హరీష్ బాబు**



**సెప్టెంబర్ ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు 17:--** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఇచ్చిన సూచనల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గురువారం ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ధర్మవరం పట్టణంలోని గుట్ట కిందపల్లి వద్ద ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని హరీష్ బాబు సందర్శించి అక్కడ ఇంటర్, డిప్లమా చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. అనంతరం దుర్గా నగర్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా, ఆయన స్ఫూర్తితో విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, సూచించారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు విద్యార్థుల విద్యాభ్యాసానికి కొంతమేర తోడ్పడాలనే ఉద్దేశంతో హాస్టళ్లలో నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్ష అని హరీష్ బాబు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, ధర్మవరం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రకాష్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, కుంచుపు నారప్ప, వేణు, అక్కులప్ప, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనాగెలుపే లక్ష్యంగా పనిచేయాలి!..







**కష్టపడ్డ ప్రతీకార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది!..**

**పార్టీశ్రేణులు బాధ్యతా యుతంగా సేవలందించాలి!..**

**కార్యకర్తల అభీష్టానికి పెద్దపీట వేస్తాం!..**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు,చిన్నం బాబురమేష్ వంతల రాజేశ్వరి తదితరులు!..**

**హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబులు!.. రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఎన్నికలు ఎప్పుడొచ్చినా,ఎన్నిక ఏదైనా గెలుపేలక్ష్యంగా పనిచేసేందుకు నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, కార్యకర్తలకు, నాయకులకు, దిశానిర్దేశం చేశారు. గురువారం,విలీన మండలాల్లో వరరామచంద్రాపురం,మరియు ఎటపాక మండలాల్లో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ,బొల్లా పుల్లయ్య,ల పర్యవేక్షణలో మండలపార్టీ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆయా కార్యక్రమాలకు విచ్చేసిన ఆమెకు పార్టీశ్రేణులు ఘన స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి ప్రాధాన్యంఇస్తూ ప్రతీ కార్యకర్త పని చేయాలని సూచించారు.ప్రతీ కార్యకర్త పనిచేసే విధానంపార్టీఅంతర్గత సమాచార నివేదికలు ఎప్పుడూ పార్టీలోఉన్నట్లు పేర్కొన్నారు. కూటమిపార్టీ అమలుచేసే ప్రతీకార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎవరైతే ఖచ్చితంగా అమలుచేస్తారో వారికి సామాజిక సమీకరణ రీత్యామంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పార్టీఅమలుచేసే కార్యక్రమాల్లో ఎవరుపాత్రలు? ఎలాఉన్నాయి? అనేది ఒకనిర్దిష్ట అవగాహన ఉందన్నారు. భవిష్యత్తు రీత్యా ప్రతీకార్యకర్త అకుంఠితదీక్షతో పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.


**కూటమి శ్రేణులు ఐకమత్యంతో సాగాలి**

కూటమిశ్రేణులు ప్రజాక్షేత్రంలో రాణించాలంటే ఐకమత్యంతో సాగాలని స్థానికసంస్థలు ఎన్నికలపరిశీలకులు కుడుపూడి సత్తిబాబు,స్పష్టంచేశారు. విలీన మండలాల్లో గురువారం,వర రామచంద్రపురం మండలం రేఖపల్లి గ్రామం ఏ.ఎస్.డి.ఎస్, కార్యాలయంలో మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం కార్యాక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మరియు వక్తలు మాట్లాడుతూ గత వై.కా.పా, హయాంలో రాష్ట్ర పరిస్థితి ప్రస్తుతంరాష్ట్ర పరిస్థితిపై క్షుణ్ణంగా వివరించారు.గత వై.కా.పా ప్రభుత్వం హయాంలో జరిగిన దోపిడీ ప్రజావ్యతిరేక విధానాలపై చైతన్యంచేస్తూ భవిష్యత్తుకోసం పార్టీఅమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఇలాంటి సమయంలో ప్రతీ గృహానికి కూటమిశ్రేణులు పార్టీఅమలు చేస్తున్న సంక్షేమపథకాలు అభివృద్ధి పనులుపై వివరించాల్సిన అవశ్యకత ఉందన్నారు.ఇప్పటికే పోలవరం ప్రాజెక్టులోనష్టపోయిన నిర్వాసితులకు న్యాయంచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదే అన్నారు.

**కార్యకర్తల కష్టాలు అన్నీ తీరుస్తున్నాం!..**

కూటమిపార్టీ అధికారంచేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు కార్యకర్తల అభీష్టానికి పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,అన్నారు. విలీనమండలాల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమెపాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కష్టం తెలుసని పేర్కొన్నారు. కష్టపడ్డ కార్యకర్తలు రుణం తీర్చుకుంటున్నట్లు స్పష్టంచేశారు.గతంలో కంటే మెరుగైనపాలన అందిస్తూ అభివృద్ధినిధులు తీసుకువస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలు,ఆయాలబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఆపదలోఉన్న ప్రతీ కార్యకర్తకుఆదుకుంటున్నట్లు స్పష్టంచేశారు.భవిష్యత్తులో కూడాకార్యకర్తలుసమష్టిగా ప్రతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు.తద్వారా మరిన్ని నిధులు మన గ్రామాలకు వస్తాయనివాటితోమరింత అభివృద్ధిసాధ్యమవుతుందన్నారు. ఇంకా తనవంతుగా ఏమి చేయాలోచెబితే సాధ్యమైనంత వరకు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.బూత్ స్థాయిలోనుండి పార్టీబలోపేతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.దానికి తనవంతుగా ఏమిచేయాలో స్పష్టంగాచెబితే సాధ్యమైనంత త్వరగా కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబురమేష్,వంతల రాజేశ్వరి,ఏ.పి.ఐ.ఐ.సి,డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ,మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పాయం రామారావు,మాజీ జడ్పీ.టి.సి వాళ్ల రంగారెడ్డి,ముత్యాల రామారావు,బొర్ర నరసింహారావు, బీరకా ప్రకాష్ రావు,ముత్యాల చంద్రశేఖర్, సవలం రాజేంద్రప్రసాద్,ఆచంట శ్రీను, మల్లికార్జునరావు, తదితరులు హాజరయ్యారు.

# తిరగబడ్డ గులాబీ వ్యూహం




**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జరిపిన నిరసన, ఆ తదనంతరం జరిగిన ఘర్షణల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. చట్టసభల ప్రాంగణంలో ఆందోళనను తీవ్రంగా పరిగణించి, ప్రతిపక్షంపై రాజకీయ మైలేజ్ సాధించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగింది. బీఆర్ఎస్ అగ్రనేతలపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయడం, చివరికి మాజీ మంత్రి కేటీఆర్ పిఏ మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లను సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరుతో గంటల తరబడి హాజరుపరచడం వరకు వ్యవహారాన్ని తీసుకెళ్లారు. అయితే, ఈ పరిణామాలను విశ్లేషిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతటి రాజకీయ ప్రయోజనాన్ని ఆశించిందో, అంతకంటే ఎక్కువ రాజకీయ ప్రతికూలతలను ఎదుర్కొనే ప్రమాదంలో పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రజాప్రతినిధులపై నమోదు చేసిన తీవ్రమైన కేసులు, అలాగే విచారణ ప్రక్రియ శృతిమించడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. బీఆర్ఎస్ నేతలను చట్టబద్ధంగా కట్టడి చేయాలనే ఉద్దేశం వ్యూహాత్మకమే అయినప్పటికీ, కక్షసాధింపు చర్యల స్థాయికి వ్యవహారాన్ని తీసుకెళ్లారనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ సిబ్బందిని విచారిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ప్రవేశించి గొడవ పడటానికి యత్నించారనే వార్తలు కలకలం రేపాయి. పోలీస్ స్టేషన్ లోపలే కస్టడీలో ఉన్నవారిపై దాడికి ప్రయత్నించడం విచారకరం, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి అని కేటీఆర్ విమర్శించడంతో బీఆర్ఎస్ దీన్ని బలమైన పొలిటికల్ డిఫెన్స్ అస్త్రంగా మార్చుకోగలిగింది.విచారణాధికారులు , శాంతిభద్రతల యంత్రాంగం వైఫల్యం అని బీఆర్ఎస్ ప్రతిదాడి చేస్తోంటే, పోలీసు శాఖ మాత్రం దాడి ఆరోపణలను ఖండించి సీసీటీవీ ఆధారాలను తెరపైకి తెచ్చింది. అయినప్పటికీ, ప్రభుత్వం తమను వేధిస్తోందని చూపించే అవకాశం బీఆర్ఎస్‌కు దొరికింది. కేవలం ఒక నిరసన ఘర్షణను రాజకీయంగా వినాశకరమైన నేరం గా చిత్రీకరించబోయి, బీఆర్ఎస్ స్థానిక శ్రేణులకు సరికొత్త కసిని, సానుభూతిని కాంగ్రెస్ నాయకత్వమే అందించినట్లయింది. ప్రతిపక్షాన్ని ఇరకాటంలో పెట్టాలనుకున్న ప్రభుత్వం, తానే సెల్ఫ్ గోల్ వేసుకుని ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. రాజకీయాల్లో అతిగా స్పందించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో సిట్ విచారణలు, సీన్ రీ-కన్‌స్ట్రక్షన్ వంటి విజువల్స్ ద్వారా మీడియాలో మైలేజ్ సాధించవచ్చని భావించినా, అది కాస్తా వికటించి ప్రజాప్రతినిధుల సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్నారనే అభిప్రాయానికి దారితీసింది. శాంతిభద్రతల నిర్వహణలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షాలకు మైలేజ్ ఇచ్చేలా ప్రవర్తించడం వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఘటనను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం నోళ్లు మూయించాలనే కాంగ్రెస్ ప్రయత్నం, బీఆర్ఎస్‌కు తమ క్యాడర్‌ను తిరిగి సమీకరించుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని ఇచ్చింది. ఈ ఓవర్ యాక్షన్ మూలంగా రాజకీయ లాభం కంటే కాంగ్రెస్ పార్టీ నష్టపోయే ప్రమాదమే ఎక్కువగా కనిపిస్తోంది. తక్షణమే ఈ వ్యవహారాన్ని సమర్థవంతంగా సద్దుమణిగేలా చేయకపోతే, రాబోయే రోజుల్లో ప్రతిపక్షాల సానుభూతి వేవ్‌కు కాంగ్రెస్ సమాధానం చెప్పుకోవాల్సి ఉంది.

## కాకినాడలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**కాకినాడ (ప్రజా జ్యోతి)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు కాకినాడలో ఘనంగా జరిగాయి. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పార్టీ నాయకులు సాంప్రదాయ బద్ధంగా దీపాలు వెలిగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, దేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు భగవంతుడు ఆయనకు మరింత శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా వారంతా ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న కౌడ చైర్మన్ తలాటం సత్య మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుందనే గట్టి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు , వీర మహిళలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు**




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు.. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మంగళవారం గొల్లప్రోలు పట్టణంలో జనసేన పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి.పట్టణంలోని పాపియ చావిడి రాంకోవెల వద్ద గల వినాయకుని ఆలయ ప్రాంగణంలో గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు మామిడాల సూరిబాబు, ప్రముఖ నాయకులు బసా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ పరిధిలో జనసైనికులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు.మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు పెద్ద పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మోదీ జీవితం కోట్ల మందికి స్ఫూర్తి.....

**కొవ్వొత్తులతో వెలుగును ప్రసరింపచేస్తున్న టిడిపి నాయకులు .......**



**చాగలమర్రి , సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కర్తవ్యాన్నే సాధనగా, దేశసేవనే జీవిత ధ్యేయంగా మలుచుకుని సాగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ జీవితం దేశంలోని 140 కోట్ల మందికి స్ఫూర్తి అని టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌భాష,రాష్ట్ర మాంసమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ అజిమొద్దీన్,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆలంసాగారి మౌళాళి లు పేర్కొన్నారు. గురువారం రాత్రి చాగలమర్రి పట్టణంలో కొవ్వొత్తులను వెలిగించి ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా మీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకమన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్పప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం, 25 ఏళ్ల మీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చిందన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల టిడిపి కార్యదర్శి హనీఫ్, దాదాబీడీ భాష,గఫార్,మహబూబ్‌పీరా,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామస్తుల పూజలు........

**విసురు రాయికి పూజలు......**

**నీటి బిందెలతో అభిహేకం పూజల కోసం వెల్తున్న గ్రామస్తులు.....**



**చాగలమర్రి , సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలం తోడేండ్లపల్లె గ్రామంలో గురువారం వర్షం కోసం గ్రామస్తులు సామూహిక పూజలు నిర్వహించారు. పూర్వం ఆచారం ప్రకారం గంగమ్మ తల్లికి ఇంటికి ఒకరు చొప్పున బిందెలతో నీటిని తీసుకొని వెళ్లి అభిషేకం చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. విసురు రాయికి పూజలు చేశారు. మూడు రోజులపాటు గ్రామంలో పూజలు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్తె లో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు అభివృద్ధి చెందాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినిమా ఫక్కీలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్కులు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఊ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## పీచే మూడ్ లో రెబల్ గులాబీలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమను వదిలి వెళ్లిన నాయకులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడంపై కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలకు అక్కడ పరిస్థితులు సరిపడకపోవడంతో, వారు మళ్లీ బీఆర్ఎస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జూలై 2024లో కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా కేసీఆర్‌ను తాను మోసం చేయలేనని, తనకు అన్నం పెట్టిన వ్యక్తిని మరిచిపోలేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సైతం కేసీఆర్‌కు మద్దతుగా మాట్లాడటం, గత నెల జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కన్నీటి పర్యంతం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ఈ పరిణామాలపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. పార్టీలోకి తిరిగి వస్తామంటున్న నేతలపై ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవాలని అధిష్టానం భావించింది. ఇందులో భాగంగా పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన కార్యకర్తలు, స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చిస్తున్నారు. అయితే ఫిరాయింపుదారులను పార్టీలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోవద్దని మెజారిటీ స్థానిక నాయకులు తెగేసి చెబుతున్నారు.పార్టీని నమ్ముకుని ఉన్న క్యాడర్‌ను కాదని, అవకాశవాద రాజకీయాలు చేసిన వారికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తే సంస్థాగతంగా తీవ్ర నష్టం జరుగుతుందని స్థానిక నాయకులు హెచ్చరిస్తున్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి బదులుగా, నియోజకవర్గాల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, కొత్త వాళ్లను తయారు చేయాలని వారు అధిష్టానానికి గట్టిగా సూచిస్తున్నారు. ఒకవైపు నేతల రాకకోసం కొందరు ప్రయత్నిస్తుంటే, మరోవైపు క్షేత్రస్థాయి నేతల వ్యతిరేకత కారణంగా బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## 22ఏ భూముల వివాదాలకు పరిష్కారం.. 30 రోజుల్లో న్యాయం జరిగేలా చర్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిరుపేదల ఆస్తుల వివాదాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. సీసీఎల్ఏ, న్యాయశాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. యూఎల్‌సీ భూములు, ఆమోదిత లేఅవుట్లలో ప్రభుత్వ భూములు, సింగరేణి కోల్‌బెల్ట్, జీవో 59, జీవో 118, అసైన్డ్ భూములు, ఇందిరమ్మ ఇళ్లు, నాలా రుసుములు, అనధికార లేఅవుట్లు, లీజ్‌హోల్డ్ ఆస్తులు, భూదాన్ భూములు తదితర 12 అంశాలపై ప్రభుత్వం పరిష్కార చర్యలు ప్రకటించింది.తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో చేరిన నిరుపేదల ఆస్తుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ అంశంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. 22ఏ నిషేధిత జాబితా వివాదాల పరిష్కారానికి సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారితో హైపవర్ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు సంబంధించిన న్యాయబద్ధమైన కేసుల్లో అన్యాయం జరగకుండా నిర్ణీత గడువుల్లో పరిష్కారం చూపుతామని తెలిపారు.భూములకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు నిజాం కాలం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు ఎలా మారాయన్న అంశాలను సీఎం రేవంత్ సభలో వివరించారు. ఈ చారిత్రక పరిణామాల నేపథ్యంలో 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న వివిధ రకాల భూములు, ఆస్తుల సమస్యలను ప్రభుత్వం విడివిడిగా పరిశీలించనుంది. ప్రధాన అంశాలపై చర్యలు తీసుకునే ప్రతిపాదనలను వెల్లడించిందిఅర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) మిగులు భూముల విషయంలో పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలకు వర్తించేలా కొత్త విధానం తీసుకురానుంది. పాత పెండింగ్ దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులనూ ఈ విధానంలో పరిగణనలోకి తీసుకోనుంది. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ ప్రక్రియలను సమాంతరంగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.అధికారికంగా ఆమోదం పొందిన లేఅవుట్లలో ప్రభుత్వ భూములకు సంబంధించిన పెండింగ్ రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిష్కారానికి వారం రోజుల్లో సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.

## ప్రపంచం భారత్ వైపు చూస్తుందంటే పీఎం మోడీ వల్లే.......



**చాగలమర్రి , సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రి టిడిపి కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కొవ్వొత్తులతో ఆశీర్వాద కార్యక్రమం మరియు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టిన ఘనత మోడీనే అని తెలుగుదేశం నాయకులు పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు అన్నారు. ప్రతి భారతీయుడు మోడీ గారికి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భారతదేశం ఆర్థికంగా పారిశ్రామికంగా విద్యారంగంలో ముఖ్యంగా దేశ రక్షణలో త్రివిధ దళాలను బలోపేతం కోసం శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ఆధునిక టెక్నాలజీతో అనేక యుద్ధ నౌకలు, విమానాలు తయారు చేయడమే అందుకు నిదర్శనం అన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ప్రతిబింబించేలా కృషి చేస్తూ, ఎక్కువ రోజులు ప్రధానిగా కొనసాగుతున్న మోడీ నాయకత్వం 140 కోట్ల ప్రజలు బలపరిచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బలమైన నాయకత్వం ఉన్నప్పుడే బలమైన దేశంగా అభివృద్ధి చెందగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుత్తి నరసింహుడు , వీరం రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , సయ్యద్ బషీర్ , టైలర్ భాష , సుబ్బారావు , ఓబులేసు , మహీంద్రా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**దండేపల్లి :** మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళ సమర్పణ అనంతరం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు, గ్రామస్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేమునూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు నూతన శ్రీకాంత్‌చారి, గౌరవ సలహాదారు దర్శనాల గంగారం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి, నాయకులు మోదం పురం వెంకటేష్, మేడారం లక్ష్మీకాంతం, వేమనూరి లచ్చన్నచారి, కట్ట శ్రీధర్, వేమునూరి సత్యనారాయణచారి, తుపాకుల లక్ష్మీనా రాయణ, చొప్పదండి లక్ష్మీనారాయణ, మేడారం శంకర్, మేడారం కృష్ణమూర్తి, బిమోజ కరుణాచారి, వేమునూరి రవీందర్, బత్తుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**జిల్లా అధ్యక్షుడు గంగాధర్**

**జన్నారం :** విశ్వ బ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవినగర్ లో వినాయక మండపం వద్ద గురువారం మధ్యా హ్నం భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులంతా ఆర్థికం గా వెనుకబడ్డారన్నారు కావుబ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అలాగే విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవడానికి కృషి చేయాలని అన్నారు.అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ బక్కయ్య,ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్,గిర్దావర్ వెంకటేశం, ఉపసర్పంచి అప్పాల జలపతి, పలువురు పుర ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, పూజారి నందయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మన్మధ చారి రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, పూజారి నందయ్య అలియాస్ కల్వకోట నారాయణ, ఎస్. వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆశీర్వాద దీపం




**రామాపురం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బిజెపి మండల అధ్యక్షుడు గంప సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఈరోజు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన శుభ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలు బాగా ఉండాలని దేవుని కోరుకుంటూ ఈరోజు రామాపురంలోనే హరిహరాలయంలో 76 దీపాలు వెలిగించి ఆశీర్వాద దీపం కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో కర్ణపు సుధాకర్ రెడ్డి , కె.చిన్న ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి , నాగార్జున, పిచ్చయ్య మరియు మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో వరసిద్ధి వినాయక సన్నిధిలో

**-- ప్రధానమంత్రి జన్మదిన వేడుకలలో దీపాలు జ్యోతులు వెలిగించిన కూటమి నాయకులు**



**లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి లో మూడు రోడ్ల కూడలిలో వినాయక స్వామి మండపం దగ్గర, భారతదేశ ప్రజల మనసులో శిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులు తన కోసం కాకుండా ప్రతి నిమిషము భారతదేశం కోసం భారతదేశమే నా కుటుంబం అనుకుంటూ పాటుపడుతూ అహర్నిశలు దేశం భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నటువంటి భారతదేశశీ ముద్దుబిడ్డ దామోదర్ దాస్ నరేంద్ర మోదీ జీ ఇటువంటి నాయకులకు మనం ఏమి ఇవ్వగలం మీరు ఆరోగ్యవంతులుగా ఉండాలని మరింత శక్తి పుంజుకుని భారతదేశం కోసం పనిచేయాలని కోరుకుంటూ, ప్రకృతి సిద్ధమైన మట్టి ద్వీపాలుజ్యోతులు వెలిగించి, వినాయక స్వామివారిని మరింత శక్తిని మోడీజీ కి ఇవ్వాలని మోడీజీ నాయకత్వం వర్ధిల్లాలి అని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపూజలలో ఘనంగా ముగిసిన వినాయక నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన గ్రామ ప్రజలు**



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి, సెప్టెంబర్ 17** ప్యాపిలి మండలం పెద్దపూజల గ్రామంలో శ్రీ వినాయకుని నిమజ్జన కార్యక్రమం సంతోషకర వాతావరణంలో ఘనంగా ముగిసింది. గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి గత తొమ్మిది రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.నిమజ్జనం సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వినాయకుడి ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాల మధ్య "జై బోలో గణేష్ మహరాజ్ కీ జై" అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ముగిసింది. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

## టిడిపి కార్యకర్త మృతి....

**నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు ......**



**చాగలమర్రి , సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని బుగ్గవీధికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త జయనరసింహుడు( 60) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు నంద్యాల పార్లమెంటరీ బిసి సెల్ స్పోక్‌పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ గురువారం జయనరసింహుడు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు.సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు సల్లా ధనంజయుడు, బషీర్, టైలర్ భాష, కసినేని ఓబులేసు, గఫార్, అబ్దుల్లా, నారాయణ, మోహన్, కృష్ణ, చంద్రబాబు, ముద్దం చంద్ర తదితరులు ఉన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,